RNI-TELTEL/2017/72695

19 ఆగస్టు 2023

# శుభ తెలంగాణ

శనివారం | మేడ్చల్

ఎడిటర్: చంద్రశేఖర్

సంపుటి : 6, సంచిక :165

వెల:3 రూ/-

www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.



## సమాజ అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పని చేస్తున్న నాయకులు వైయస్ జగన్

వైయస్ఆర్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి

గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా కర్రి పద్మశ్రీ, కుంభా రవిబాబు

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** సమాజ అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పని చేస్తున్న నాయకులు ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అని వైయస్ఆర్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. అవకాశం ఉన్న అన్నిచోట్లా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు వైయస్ఆర్‌సీపీ పెద్ద పీట వేస్తోందని తెలిపారు.

వివరాలు 2లో..

# ధైర్యం చాలడం లేదా..?

## సోషల్ మీడియాలో 3 పార్టీల జాబితాలు

సోషల్ మీడియాలో 3 పార్టీల జాబితాలు

అధికారిక ప్రకటనకు వెనుకడుగు

అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేది వాళ్లేనా?

లీకులపై మూడు పార్టీల అధ్యయనం

ఆచి తూచి నిర్ణయం తీసుకొనే చాన్స్



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** వంద రోజుల్లో అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కానుండటంతో మూడు ప్రధాన పార్టీల అభ్యర్థులు వీరేనంటూ సోషల్ మీడియాలో జాబితాలు వైరల్ అవుతున్నాయి. రేపో, మాపో అధికారిక ప్రకటన వెలువడబోతోందంటూ కొందరి పేర్లు నెట్టింట సందడి చేస్తున్నాయి. ఇంతకు వీళ్లకు టికెట్లు వచ్చినట్టేనా..? బరిలో వీళ్ల నిలుస్తారా..? అనేది చర్చనీయాంశంగా మారింది. అయితే వాటిని పట్టించుకోవద్దని కొన్ని కాంగ్రెస్ కొట్టి పారేస్తుంటే.. మిగతా పార్టీలు జరుగుతున్న పరిణామాలను గమనిస్తున్నాయి. పార్టీల ఆఫీసుల నుంచే లీకులు వెళ్లాయా..? అనే చర్చ మరో వైపు సాగుతోంది. నిజంగానే జాబితా రెడీ అయితే రిలీజ్ చేసేందుకు ఎందుకు వెనుకడుగు వేస్తున్నాయనే చర్చకూడా మరో వైపు సాగుతోంది. ఇప్పుడే పేర్లు ప్రకటిస్తే.. టికెట్ ఆశించిన వారు పార్టీ మారి నష్టం చేకూర్చుతారా..? అన్న కోణం కూడా రాష్ట్ర నాయకత్వాలను వెంటాడుతున్నది. బీఆర్ఎస్ పార్టీ 29 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలకు ఈ సారి టికెట్ ఇవ్వడం లేదని తెలుస్తోంది. వాళ్లెవరనేది తెలియడం లేదు. రెండు మూడు రకాల జాబితాలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. టికెట్ దక్కనుందంటూ వచ్చిన కథనాల క్లిప్పింగులను సిట్టింగ్ ఎమ్మెల్యేలే ఫేస్ బుక్, ఇన్ స్టా, ఎక్స్ లో షేర్ చేస్తున్నారు. దీనికి వాళ్ల అనుచరులు అభినందనలు కూడా చెబుతున్నారు. ఒక అడుగు ముందుకేసి కొందరైతే ఏకంగా

వివరాలు 2లో..

## వరల్డ్ టూరిజం మ్యాప్‌లో ఆంధ్రరాష్ట్రాన్ని నిలపాలి

విజయవాడ గుణదలలో హయత్ ప్లేస్ హోటల్‌ను ప్రారంభించిన సీఎం వైయస్ జగన్

హయత్ ప్లేస్ యాజమాన్యానికి సీఎం వైయస్ జగన్ అభినందనలు

రాష్ట్రంలో పెట్టుబడి పెట్టేందుకు ముందుకువచ్చే ప్రతి సంస్థకు చేయూతనిచ్చి ప్రోత్సహిస్తాం

మంచి టూరిజం పాలసీని తీసుకువచ్చి సహాయ, సహకారాలు అందిస్తున్నాం



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ఆంధ్రరాష్ట్రాన్ని వరల్డ్ టూరిజం మ్యాప్‌లో నిలిపేందుకు ముందుకువచ్చే ప్రతి సంస్థకు చేయూతనిచ్చి ప్రోత్సహించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రసిద్ధిగాంచిన ఇంటర్నేషనల్ హోటల్స్ రావాలని కోరుకుంటున్నామని చెప్పారు. విజయవాడ గుణదలలో నూతనంగా నిర్మించిన హయత్ ప్లేస్ హోటల్‌ను ముఖ్యమంత్రి వైయస్ జగన్ ప్రారంభించారు.

వివరాలు 2లో..

## జాబిల్లిపై అడుగు పెట్టేందుకు సిద్ధం

- విజయవంతంగా విక్రమ్ ల్యాండర్ వేగం తగ్గింపు
- చంద్రుడికి మరింత చేరువైన మాడ్యూల్: ఇస్రో
- రేపు రెండోసారి డీబూస్టింగ్ ఆపరేషన్ నిర్వహణ
- ల్యాండర్ తీసిన తొలి జాబిల్లి వీడియో విడుదల
- విక్రమ్ ల్యాండర్ వేగం తగ్గింపు విజయవంతం



వివరాలు 2లో..

## రాజ్యసభలో బిలియనీర్లు

తెలంగాణ నుండి ముగ్గురు, ఏపీ నుండి ఐదుగురు

18 మంది రాజ్యసభ ఎంపీల ఆస్తుల విలువ రూ.9,419 కోట్లు

తెలంగాణ రాజ్యసభ ఎంపీల ఆస్తుల విలువ రూ.5,596 కోట్లు

ఏపీ రాజ్యసభ ఎంపీల ఆస్తుల విలువ రూ.3,823 కోట్లు



వివరాలు 2లో..

## మావోయిస్టు అగ్రనేత మల్లా రాజిరెడ్డి కన్నుమూత!

అనారోగ్యంతో బాధపడుతూ రాజిరెడ్డి చనిపోయినట్లు మావోయిస్టు పార్టీ ప్రకటన

ఆయన మృతిని ధ్రువీకరించిన చత్తీస్‌గఢ్ పోలీసులు

గతంలో రాజిరెడ్డిపై రూ.కోటి నజరానా ప్రకటించిన చత్తీస్‌గఢ్ సర్కారు



వివరాలు 2లో..

## దళితబంధు బీఆర్ఎస్ బంధుగా మారింది

దళితబంధులో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కమిషన్ తీసుకుంటున్నారు

కేసీఆర్ కుటుంబం పుట్టింది తెలంగాణ సమాజం కోసం కాదని వ్యాఖ్య

ఖమ్మం సభకు అమిత్ షా వచ్చే అవకాశం ఉందని వెల్లడి

వివరాలు 2లో..



## పోలీసులకు హారతిచ్చి ఆందోళనకు దిగిన షర్మిల..

కేసీఆర్, పోలీసులపై తీవ్ర విమర్శలు!

గజ్వేల్ పర్యటనకు వెళ్లకుండా షర్మిలను అడ్డుకున్న పోలీసులు

ప్రతి దానికి మీ పర్మిషన్ మాకెందుకని మండిపాటు

దళితులపై దాడి చేసిన బీఆర్ఎస్ నేతలను ఎందుకు అరెస్ట్ చేయలేదని ప్రశ్న

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** దళితబంధులో అక్రమాలు జరిగాయంటూ ఆందోళనకు దిగిన బాధితులకు మద్దతుగా గజ్వేల్ పర్యటనకు బయల్దేరిన వైఎస్సార్టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలను పోలీసులు



వివరాలు 2లో..

## త్వరలో 22 మంది నేతలు కాషాయ జెండా కప్పుకుంటారు

బీజేపీలో చేరికలపై ఈటల రాజేందర్ సంచలన వ్యాఖ్యలు

ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాజీ మంత్రి కామెంట్స్

అమిత్ షా రాష్ట్ర పర్యటనలో చేరికలు ఉంటాయని వివరణ

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** తెలంగాణలో బీజేపీని మరింత పటిష్ఠం చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేశామని, త్వరలో కీలక నేతలు కాషాయ కండువా కప్పుకుంటారని ఆ పార్టీ నేత, తెలంగాణ మాజీ మంత్రి ఈటల రాజేందర్

వివరాలు 2లో..



# మిడ్ మానేరు జలాశయంలో బోటు నడిపిన కేటీఆర్...

రాజన్న సిరిసిల్ల జిల్లాలో మంత్రి కేటీఆర్ పర్యటన

మిడ్ మానేరు జలాశయంలో బోటింగ్ యూనిట్ ప్రారంభం

మరో మంత్రి శ్రీనివాస్ గౌడ్ తో కలిసి ప్రారంభోత్సవంలో పాల్గొన్న కేటీఆర్

అనంతరం బోటులో ప్రయాణిస్తూ ఆస్వాదించిన వైనం

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** తెలంగాణ మంత్రి కేటీఆర్ రాజన్న సిరిసిల్ల జిల్లాలో పర్యటించారు. మరో మంత్రి శ్రీనివాస్ గౌడ్ తో కలిసి మిడ్ మానేరు జలాశయంలో బోటింగ్ యూనిట్ ను ప్రారంభించారు. పర్యాటక శాఖ ఆధ్వర్యం లో ఈ బోటింగ్ యూని ట్ ఏర్పాటు చేశారు. బోటులో ప్రయాణిస్తూ మిడ్ మానేరు జలాశయం అందాలను వీక్షించే సదుపాయం

వివరాలు 2లో..



# పోలీసులకు హారతిచ్చి ఆందోళనకు దిగిన షర్మిల..

- మొదటి పేజి తరువాయి

గృహనిర్బంధం చేశారు. పర్యటనకు అనుమతి లేదని షర్మిలకు పోలీసులు చెప్పారు. ఈ సందర్భంగా ఆమె పోలీసులకు హారతిచ్చి తనను బయటకు వెళ్లనివ్వాలని కోరారు. అయినా, పోలీసులు అనుమతించకపోవడంతో ఆమె తన నివాసం లోటస్ పాండ్ వద్ద కింద బైఠాయించి ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా మీడియాతో షర్మిల మాట్లాడుతూ పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తన గజ్వేల్ పర్యటనతో లా అండ్ ఆర్డర్ కు విఘాతం కలుగుతుందని పోలీసులు చెపుతున్నారని... మీరు లా అండ్ ఆర్డర్ ను సృష్టించే వారిని అరెస్ట్ చేస్తారా? లేక ప్రజల తరపున కొట్లాడే వాళ్లను అరెస్ట్ చేస్తారా? అని పోలీసులను ప్రశ్నించారు. గజ్వేల్ లో బీఆర్ఎస్ పార్టీ నాయకులను మీరు హౌస్ అరెస్ట్ చేశారా? అని నిలదీశారు. ప్రతిపక్ష రాజకీయ పార్టీలు ఉండొద్దని, ప్రజల కోసం ప్రతిపక్ష నేతలు కొట్లాడొద్దని మీరు చెపుతున్నారా? అని అడిగారు. అధికారంలో ఉన్న ప్రభుత్వాలు మాత్రం మణిపూర్ లో ఏమైనా చేసుకోవచ్చు, తెలంగాణలో తాలిబాన్ల మాదిరి పాలించుకోవచ్చని షర్మిల మండిపడ్డారు. పొలిటికల్ పార్టీ పెట్టడానికి పోలీసుల పర్మిషన్ కావాలా? ప్రజల తరపున కొట్లాడటానికి పర్మిషన్ కావాలా? అన్నిటికీ మీ పర్మిషన్ తీసుకుని చేసుకోవాలా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ పర్మిషన్ మాకెందుకని ప్రశ్నించారు. కేసీఆర్ నియోజకవర్గం గజ్వేల్ లోని తీగల గ్రామంలో దళితబంధు బాధితులపై దాడులకు దిగిన బీఆర్ఎస్ పార్టీ నాయకులను మీరు కస్టడీలోకి తీసుకున్నారా? అని నిలదీశారు. దాడులు చేసేది బీఆర్ఎస్ నేతలైతే మమ్మల్ని హౌస్ అరెస్ట్ చేస్తారా? అని దుయ్యబట్టారు. తాను మాజీ ముఖ్యమంత్రి బిడ్డనని... ప్రజల తరపున కొట్లాడతానని షర్మిల చెప్పారు. తీగల గ్రామస్తులు తమకు అన్యాయం జరిగిందని, తమ తరపున పోరాడాలని తనకు లేఖ రాశారని... వారి విన్నపం మేరకే తాను అక్కడకు వెళ్తున్నానని అన్నారు. బాధితులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత పోలీసులకు లేదా? అని ప్రశ్నించారు. మేము కొట్లాడటం తప్పా? లేక మీరు మమ్మల్ని అడ్డుకోవడం తప్పా? అని మండిపడ్డారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నియోజకవర్గంలో దళితుల తరపున శాంతియుతంగా పోరాడేందుకే తాము వెళు_న్నామని చెప్పారు. తమ వద్ద రాళ్లు, కర్రలు లేవని... అక్కడకు వెళ్లి వారి బాధలు విని, వారి తరపున మీడియాతో మాట్లాడతామని అన్నారు. తన పర్యటనలో తనపై బీఆర్ఎస్ పార్టీవాళ్లు దాడి చేసినా తాము తిరగబడమని ప్రామిస్ చేస్తున్నానని చెప్పారు. ఇప్పటికే బీఆర్ఎస్ వాళ్లు తమపై కర్రలతో, రాళ్లతో దాడి చేశారని, తమ వాహనాలను తగలబెట్టారని మండిపడ్డారు. ఇప్పుడు కూడా బీఆర్ఎస్ నేతలు తమపై దాడి చేసినా, తమ వాహనాలను తగలబెట్టినా, ప్రజల తరపున పోరాటాన్ని ఆపే ప్రసక్తే లేదని చెప్పారు. తమ జీవితాలను బాగు చేసుకోవడానికి తాను రాజకీయాల్లోకి రాలేదని... వైఎస్సార్ సువర్ణ పాలనను మళ్లీ తెచ్చేందుకే వచ్చానని తెలిపారు. రాజశేఖరరెడ్డి 46 లక్షల ఇళ్లను నిర్మించారని... కనీసం లక్ష ఇళ్లను నిర్మించడమైనా కేసీఆర్ కు చేతనయిందా? అని ప్రశ్నించారు.

# సమాజ అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పని చేస్తున్న నాయకులు వైయస్ జగన్

- మొదటి పేజి తరువాయి

అందుకే వైయస్ఆర్ సీపీకి ఆయా వర్గాల ఆదరణ లభిస్తోందని తెలిపారు. శుక్రవారం సచివాలయంలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీల ప్రమాణస్వీకార కార్యక్రమం జరిగింది. కర్రి పద్మశ్రీ, కుంభా రవిబాబు చేత మండలి ఛైర్మన్ మోషేన్ రాజు ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి హాజరైన సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. ఇవాళ్టితో శాసన మండలి సభ్యుల నియామక అంకం పూర్తయ్యిందన్నారు. మత్స్యకార కుటుంబం నుంచి కర్రి పద్మశ్రీ, ఎస్టీ నుంచి కుంభా రవిబాబుకు అవకాశం కల్పించారన్నారు. మొత్తం 43 ఎమ్మెల్సీ ఖాళీల్లో 18 మంది బీసీలు, 6 గురు ఎస్సీలు, నలుగురు మైనారిటీలు, ఒక ఎస్టీ అభ్యర్థికి వైయస్ జగన్ అవకాశం కల్పించారని చెప్పారు. ఈ పంథాను వైయస్ఆర్సీపీ కొనసాగిస్తుందని అన్నారు. ఎంపికైన సభ్యులు తమ వర్గాల, సమాజ అభ్యున్నతి కోసం పని చేస్తారని ఆశిస్తున్నానని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్సీలు కుంభా రవి, కర్రి పద్మశ్రీ మాట్లాడుతూ.. తమకు ఈ అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రి వైయస్ జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. సీఎం ఇచ్చిన బాధ్యతను తాము తూ.చ. తప్పకుండా నెరవేరుస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చట్ట సభల ద్వారా గొంతు వినిపించే అవకాశం ఇచ్చారని.. ఆధునిక సామాజిక సంస్కర్త వైయస్ జగన్ అని కొనియాడారు. విద్య, వైద్యం వంటి కీలక రంగాల్లో పలు సంస్కరణలు తీసుకొచ్చారన్నారు. 75 ఏళ్ళ తర్వాత మొదటిసారి మత్స్యకార మహిళకు మండలిలో అవకాశం ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం రాజన్న దొర, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర నేతలు పాల్గొన్నారు.

# ధైర్యం చాలడం లేదా..? సోషల్ మీడియాలో 3 పార్టీల జాబితాలు

- మొదటి పేజి తరువాయి

స్వీట్లు పంచుకుంటున్నారు.

**అపాయింట్ మెంట్ ఇవ్వలేదా..? ఔట్**

టికెట్లపై అనుమానాలున్న ఎమ్మెల్యేలు ప్రగతిభవన్ బాట పడుతున్నారు. సీఎం కేసీఆర్, కేటీఆర్ అపాయింట్ మెంట్ కోం వేచి చూస్తున్నారు. అపాయింట్ మెంట్ రాకుంటే టికెట్ రానట్టేనన్న వాదన బలంగా వినిపిస్తోంది.

**ఓ వైపు దరఖాస్తులు మరో వైపు లిస్ట్..!**

కాంగ్రెస్ పార్టీ పరిస్థితి డిఫరెంట్ గా ఉంది.. నేటి నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియకు పీసీసీ శ్రీకారం చుట్టింది. ఓ వైపు దరఖాస్తులు స్వీకరిస్తుండగానే.. మరో వైపు సోషల్ మీడియాలో ఓ లిస్ట్ చక్కర్లు కొడుతోంది. టికెట్ దక్కుతుందని ప్రచారం జరుగుతున్న వారిలో మాజీ మంత్రులు, ఎంపీలతోపాటు కొత్త ముఖాల పేర్లు కూడా కనిపిస్తున్నాయి. దీంతో పాటు గతంలో ఎంపీగా పోటీ చేసిన రేవంత్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తం కుమార్ రెడ్డి అసెంబ్లీ బరిలో నిలుస్తారని ఆ జాబితాల్లో ఉంది..

**బీజేపీలోనూ అదే సీన్**

బీజేపీ జాబితా కూడా సోషల్ మీడియాకెక్కింది. ఎంపీలు అర్వింద్, బండి సంజయ్, సోయం బాపురావు, బీజేపీ స్టేట్ చీఫ్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఈ సారి అసెంబ్లీ బరిలో నిలుస్తారన్నది ఆ జాబితా తెలిపిన సారాంశం. మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి ఈ సారి మహబూబ్ నగర్ లేదా నారాయణపేట నుంచి పోటీ చేసే చాన్సున్నట్టు లిస్ట్ లో ఉంది. మాజీ ఎంపీ, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు వివేక్ వెంకట స్వామి చెన్నూరు అసెంబ్లీ సెగ్మెంట్ నుంచి మాజీ మంత్రి డీకే అరుణ గద్వాల నుంచి బరిలోకి దిగుతారని పేర్కొన్నారు. ఈటల రాజేందర్ గజ్వేల్ నుంచి , ఆయన సతీమని జమున హుజూరాబాద్ నుంచి బరిలోకి దిగుతారని జాబితాలో పేర్కొన్నారు. ఈ జాబితాలను ఎవరు రిలీజ్ చేశారు..? ఎందుకు రిలీజ్ చేశారు..? అన్నది ప్రశ్నార్థకంగా మారింది.

# వరల్డ్ టూరిజం మ్యాప్‌లో ఆంధ్రరాష్ట్రాన్ని నిలపాలి

- మొదటి పేజి తరువాయి

అనంతరం హోటల్ ఛైర్మన్ వీరస్వామి, హయత్ ఇంటర్నేషనల్ గ్రూప్ ఏరియా ప్రెసిడెంట్ శ్రీకాంత్, ఛైర్మన్ వీరస్వామి తనయుడు కార్తీక్, ఈ ప్రాజెక్టులో మమేకమైన వారందరికీ సీఎం వైయస్ జగన్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. హోటల్ ప్రారంభం అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం వైయస్ జగన్ మాట్లాడుతూ.. విజయవాడలోనే కాకుండా ఆంధ్రరాష్ట్రమంతటా ఇటువంటి ప్రసిద్ధిగాంచిన హోటల్స్ రావాలని, వరల్డ్ టూరిజం మ్యాప్‌లో రాష్ట్రానికి ప్రత్యేకమైన స్థానం రావాలని ఆకాంక్షించారు. అందుకోసం మంచి టూరిజం పాలసీని తీసుకువచ్చామని, రాష్ట్రంలో హోటల్స్ స్థాపించే సంస్థలను ప్రోత్సహిస్తూ వస్తున్నామని చెప్పారు. ఒబెరాయ్ హోటల్స్ మొదలుకొని నేడు ప్రారంభించిన హయత్ ప్లేస్ వరకు మొత్తం 11 పెద్ద పెద్ద సంస్థలు రాష్ట్రంలో వారి బ్రాంచ్‌లను ఏర్పాటు చేస్తున్నాయని సీఎం వైయస్ జగన్ చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌ను వరల్డ్ టూరిజం మ్యాప్‌లో పెట్టేందుకు ప్రభుత్వ పరంగా వారికి అన్ని రకాలుగా సహాయ, సహకారాలు అందిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమం ఇంకా నలుగురికి స్ఫూర్తిని ఇవ్వాలని, అనేక మంది పారిశ్రామిక వేత్తలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకురావాలని సీఎం వైయస్ జగన్ కోరారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తిచూపేవారందరికీ ప్రభుత్వం నుంచి పూర్తి సహాయ, సహకారాలు అందిస్తామని చెప్పారు.

# ఫోరమ్ ఫర్ సోషల్ జెస్టిస్ నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన జిల్లా అధ్యక్షులు పీ. ఎస్.రోలిన్



**మేడ్చల్ మల్కాజిగిరి, ఆగస్టు 18, (శుభ తెలంగాణ)** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని కాప్రా సర్కిల్ ఏఎస్ రావు నగర్ డివిజన్ లో ఫోరమ్ ఫర్ సోషల్ జెస్టిస్ ప్రాంతీయ కార్యాలయాన్ని ప్రారంభించిన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు సామూల్ రోలిన్. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులను తీసుకోవడం జరిగింది వీరులో జిల్లా ఉపాధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి, సంయుక్త కార్యదర్శి, ఎగ్జిక్యూటివ్ సభ్యులను ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా సామూల్ రోలిన్ మాట్లాడుతూ ఈ కార్యవర్గాన్ని ఎంచుకోవడానికి ముఖ్య కారణం పేద ప్రజలకు సేవ చేయడం, న్యాయ సలహాలను ఇవ్వడం, వారికి అండగా ఉండి వారి తరపున పోరాటం చేయడం. ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించి వారి హక్కులను పొందే విధంగా కృషి చేయడం ప్రధాన కర్తవ్యం అని. ఇలాంటి ఒక గొప్ప కార్యానికి స్వీకారం చుట్టిన లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర అధ్యక్షులు నాగుల్ల శ్రీనివాస్ యాదవ్, ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఐ. రామారావు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో రాష్ట్రవ్యాప్తంగా ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ ద్వారా అనేకమంది పేద ప్రజలను ఆదుకుంటామని అన్నారు.

# 16 సి రూట్ తాత్కాలికంగా దారి మళ్లింపు...



**కుషాయిగూడ, ఆగస్టు 18,(శుభ తెలంగాణ)**16 సి బస్సు దారి మళ్లిస్తున్నట్లు ఈసీఐఎల్ ఎక్స్ రోడ్ నుండి సికింద్రాబాద్ కు వెళ్లే బస్సులు దారి మళ్లిస్తున్నట్లు కుషాయిగూడ డిపో మేనేజర్ పి. చంద్రకాంత్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. 16 సి లో సంతోష్ మాత గుడి దగ్గర రోడ్డు పనులు జరుగుతున్నందువలన తాత్కాలికంగా రోడ్డును మూసి వేయడం జరిగింది. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బస్సులను ఓల్డ్ సఫిల్గుడా దర్గా నుండి హనుమాన్ నగర్ మౌలాలి ఆర్టీసీ కాలనీ, ఎన్ ఎం డి సి కాలనీ మీదుగా ఈస్ట్ ఆనంద్ బాగ్ సికింద్రాబాద్ వెళ్తుందని డిపో మేనేజర్ తెలిపారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా 16 సీ /ఆర్ రూట్ లో బస్సులు కుషాయిగూడ డిపో కంటోన్మెంట్ డిపో రెండు డిపోల బస్సులు ప్రతి 20 నిమిషాలకు ఒక బస్సు అందుబాటులో ఉంటాయని కంటోన్మెంట్ డిపో మేనేజర్ రామ్మోహన్ తెలిపారు.

# తెలంగాణా రాష్ట్ర విశ్వబ్రాహ్మణ జర్నలిస్ట్స్ అసోసియేషన్...

## విశ్వబ్రహ్మణ జర్నలిస్టులు సంఘటితంగా ఉండాలి- ఎం.ఎన్.చారీ

**కాప్రా, ఆగస్టు 18,(శుభ తెలంగాణ)**విశ్వబ్రహ్మణులు సంఘటితంగా హక్కుల సాధన కోసం ముందుకు రావాలని తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ ఎం,ఎన్ చారీ అన్నారు. గురువారం మేడ్చల్ జిల్లా విశ్వబ్రహ్మణ జర్నలిస్టుల సన్నాహక సమావేశాన్ని రాష్ట్ర అధ్యక్షులు తూములూరి సత్యనారాయణ ఆదేశాల మేరకు ఉల్లోజు శ్రీనివాసా చారి అధ్యక్షతన కాప్రా ప్రెస్ క్లబ్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా కాప్రా, మల్కాజిగిరి మండల కమిటీ అధ్యక్షులను, కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షులుగా కొడపర్తి సదాచారీ, ఉపాధ్యక్షులుగా కందారం సదానందచారీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో వంగల శ్రీనివాస్ చారీ, ఆకారపు నట్రాజ్, గుడిపల్లి సోమయ్యచారీ, ఎర్రోజు సత్యనారాయణ, సాతెల్లి చంద్రమౌళిచారీలు పాల్గొన్నారు. విశ్వబ్రహ్మణులు అన్ని రంగాల్లో రాణించేందుకు సంఘటితం కావాలని సంఘం సభ్యులు కోరారు. విశ్వబ్రహ్మణ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా- సదాచారీ కాప్రా, మల్కాజిగిరి మండల విశ్వబ్రహ్మణ జర్నలిస్టు సంఘానికి నిర్విరామంగా కృషి చేస్తామని మండల అధ్యక్షులు కొడపర్తి సదాచారీ, సదానందచారీలు తెలిపారు. తమపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా రాష్ట్ర, జిల్లా స్థాయి పెద్దల ఆదేశాలకు అనుగునంగా ఉంటూ తోటి మిత్రుల సహాయ, సహాకారంతో సంఘం అభ్యున్నతి కోసం ఆహర్నిశలు పనిచేస్తామన్నారు.



# మిడ్ మానేరు జలాశయంలో బోటు నడిపిన కేటీఆర్...

- మొదటి పేజి తరువాయి

ఇప్పుడు ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. కాగా, ప్రారంభోత్సవం అనంతరం, మంత్రి కేటీఆర్ ఓ బోటులో ప్రయాణిస్తూ స్టీరింగ్ ను తన చేతుల్లోకి తీసుకున్నారు. బోటును నడుపుతూ ఆస్వాదించారు. ఆ సమయంలో మంత్రివర్గ సహచరుడు శ్రీనివాస్ గౌడ్.. కేటీఆర్ పక్కనే ఉన్నారు. దీనికి సంబంధించిన ఫొటోలు, వీడియోలను బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియాలో పంచుకుంది.

## మావోయిస్టు అగ్రనేత మల్లా రాజిరెడ్డి కన్నుమూత!

మావోయిస్టు అగ్రనేత మల్లా రాజిరెడ్డి (70) అలియాస్ సంగ్రామ్ కన్నుమూశారు. అనారోగ్యంతో బాధపడుతూ దండకారణ్యంలో చనిపోయారు. చత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లా జబ్బగుట్ట ఏరియా ఉసూరు బ్లాక్‌లో ఆయన తుదిశ్వాస విడిచినట్లు మావోయిస్టు పార్టీ ప్రకటించింది. ఆయన మృతికి సంతాపం తెలుపుతూ ప్రకటన రిలీజ్ చేసింది. రాజిరెడ్డి మృతిని చత్తీస్‌గఢ్ పోలీసులు కూడా ధ్రువీకరించారు. తెలంగాణలోని కరీంనగర్ జిల్లాకు చెందిన రాజిరెడ్డి తొలి తరం మావోయిస్టు నేతల్లో ఒకరు. ప్రస్తుతం మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడిగా కొనసాగుతున్నారు. కేరళ, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు, గుజరాత్‌లతో కూడిన మావోయిస్టు నైరుతి ప్రాంతీయ బ్యూరోలో విప్లవాత్మక ఉద్యమానికి ఇన్‌చార్జ్‌గా ఆయన పని చేశారు. రాజిరెడ్డిపై చత్తీస్‌గఢ్ ప్రభుత్వం కోటి రూపాయల నజరానా ప్రకటించడం గమనార్హం. సంగ్రామ్, సాయన్న, మీసాల సాయన్న, ఆలోక్, సత్తెన్న వంటి పేర్లు రాజిరెడ్డికి ఉన్నాయి.

# రాజ్యసభలో బిలియనీర్లు

:తెలుగు రాష్ట్రాల నుండి రాజ్యసభకు ఎన్నికైన సిట్టింగ్ ఎంపీలలో 12 శాతం మంది బిలియనీర్లు ఉన్నారు. ఈ మేరకు ఏడీఆర్, ఎన్ఈడబ్ల్యు సంస్థలు వెల్లడించాయి. పద్దెనిమిది మంది ఎంపీల ఆస్తుల విలువ రూ.9వేల కోట్లుగా ఉన్నట్లు తెలిపింది. 225 మంది రాజ్యసభ సభ్యులపై ఉన్న నేరాలు, ఆస్తుల వివరాలతో నివేదికను విడుదల చేసింది. ఇందులో ఏపీ, తెలంగాణ నుండి పద్దెనిమిది మంది ఎంపీలు ఉండగా, వీరి మొత్తం ఆస్తుల విలువ రూ.9,419 కోట్లుగా ఉన్నట్లు పేర్కొంది. ఈ నివేదిక ప్రకారం రాజ్యసభ సభ్యులలో ఆంధ్రప్రదేశ్ నుండి మొత్తం పదకొండు మంది ఎంపీలలో ఐదుగురు, తెలంగాణ నుండి ఏడుగురు ఎంపీలలో ముగ్గురు, మహారాష్ట్ర నుండి 19 మంది ఎంపీలలో ముగ్గురు, ఢిల్లీ నుండి ముగ్గురు ఎంపీలలో ఒకరు, పంజాబ్ నుండి ఏడుగురు ఎంపీలలో ఇద్దరు, హర్యానా నుండి ఐదుగురు ఎంపీలలో ఒకరు, మధ్యప్రదేశ్ నుండి పదకొండు మంది ఎంపీలలో ఇద్దరు తమ ఆస్తులను రూ.100 కోట్లుగా ప్రకటించారు. తెలంగాణ నుండి ప్రాతినిథ్యం వహిస్తోన్న ఏడుగురు ఎంపీల ఆస్తుల విలువ రూ.5,596 కోట్లు, ఏపీ నుండి ప్రాతినిథ్యం వహిస్తున్న 11 మంది ఎంపీల ఆస్తుల విలువ రూ.3,823 కోట్లుగా ఉంది. యూపీకి చెందిన 30 మంది రాజ్యసభ సభ్యుల ఆస్తుల విలువ రూ.1,941 కోట్లుగా ఉంది. 225 మంది రాజ్యసభ సభ్యుల్లో 75 మంది తమపై క్రిమినల్ కేసులు ఉన్నట్లు వెల్లడించారు. అలాగే 41 మంది సిట్టింగ్ రాజ్యసభ సభ్యులపై తీవ్రమైన క్రిమినల్ కేసులు ఉండగా, ఇద్దరు ఎంపీలపై హత్య కేసులు నమోదైనట్లు వెల్లడించింది. నలుగురు ఎంపీలపై మహిళా వేధింపులకు సంబంధించిన కేసులు ఉన్నాయి. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌పై అత్యాచార కేసు నమోదయింది. బీజేపీకి చెందిన 85 మంది ఎంపీల్లో 23 మందిపై, కాంగ్రెస్ నుండి 30 మందిలో 12 మందిపై క్రిమినల్ కేసులు ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల నుండి వైసీపీకి చెందిన ముగ్గురు ఎంపీలపై క్రిమినల్ కేసులు ఉన్నాయి.

# జాబిల్లిపై అడుగు పెట్టేందుకు సిద్ధం

జాబిల్లి దిశగా తన ప్రయాణంలో చంద్రయాన్-3 మరో కీలక మైలురాయిని అధిగమించింది. ప్రొపల్షన్ మాడ్యూల్ నుంచి విడిపోయిన ల్యాండర్ మాడ్యూల్ ను చంద్రుడికి మరింత చేరువ చేయడంలో భాగంగా శుక్రవారం సాయంత్రం చేపట్టిన వేగం తగ్గింపు ప్రక్రియ విజయవంతమైందని ఇస్రో( ప్రకటించింది. 'ల్యాండర్ మాడ్యూల్ (ఎల్ఎం) ఆరోగ్యం సాధారణంగానే ఉంది. ఈ మాడ్యూల్‌కు డీబూస్టింగ్ ఆపరేషను విజయవంతంగా ముగిసింది. ఈ ప్రక్రియ దాని కక్ష్యను 113 కి.మీ.- 157 కి.మీ.కు తగ్గించింది. విక్రమ్ ల్యాండర్, ప్రగ్యాన్ రోవర్‌తో కూడిన ల్యాండర్ మాడ్యూల్‌కు భారత కాలమానం ప్రకారం ఈ నెల 20 వేకువజామున 2 గంటల సమయంలో రెండోసారి డీ బూస్టింగ్ ఆపరేషన్ జరగనుంది" అని ఎక్స్ (ట్విటర్) వేదికగా ఇస్రో వెల్లడించింది. అంతా సవ్యంగా జరిగితే ఈ నెల 23న సాయంత్రం 5:47గంటలకు చంద్రుడి దక్షిణ ధ్రువంపై ల్యాండర్‌ను సాఫ్ట్ ల్యాండింగ్ చేసేందుకు సన్నాహాలు చేస్తోంది. కాగా, ల్యాండర్ మాడ్యూల్ జాబిల్లి ఉపరితలంపై తీసిన తొలి చిత్రాలను భూమిపైకి పంపింది. ఇందుకు సంబంధించిన వీడియోను ఇస్రో ట్విట్టందలో షేర్ చేసింది. ప్రొపల్షన్ మాడ్యూల్ నుంచి విడిపోయిన కాసేపటికే ల్యాండర్ మాడ్యూల్ ఈ వీడియో తీసినట్లు తెలిపింది. ఈ చిత్రాల్లో జాబిల్లి ఉపరితలంపై ఉన్న బిలాలు సైతం స్పష్టంగా కనిపిస్తున్నాయి. వాటిలో ఫ్యాబ్రీ, గియార్డ్‌నో బ్రునో, హర్కెబి జే తదితర బిలాల పేర్లను ఇస్రో వెల్లడించింది.

# త్వరలో 22 మంది నేతలు కాషాయ జెండా కప్పుకుంటారు

- మొదటి పేజి తరువాయి

తెలిపారు. ఈమేరకు నిర్మల్ లో ఓ మీడియా సంస్థతో ఈటల మాట్లాడారు. ఈ నెల 27న కేంద్ర హోంమంత్రి, బీజేపీ మాజీ చీఫ్ అమిత్ షా తెలంగాణలో పర్యటించనున్నారని చెప్పారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని వివిధ పార్టీలకు చెందిన 22 మంది కీలక నేతలు బీజేపీలో చేరతారని వివరించారు. ఆ తర్వాత కూడా పార్టీలోకి చేరికలు కొనసాగుతాయని పేర్కొన్నారు. ఎమ్మెల్యే ఈటల రాజేందర్ రాష్ట్రంలో బీజేపీలోకి చేరికల వ్యవహారాలు చూస్తున్న విషయం తెలిసిందే. ఈ విషయంలో ఇప్పటి వరకూ బీజేపీ నేతలు సైలెంట్ గా ఉన్నారు. అయితే, పార్టీలో చేరికలకు సంబంధించి వివిధ పార్టీల నేతలతో చర్చలు కొనసాగించినట్లు ఈటల తెలిపారు. ఈ నేపథ్యంలోనే ఈటల రాజేందర్ సంచలన కామెంట్లు చేశారు. బీజేపీలోకి త్వరలో 22 మంది నేతలు చేరుతున్నారని, రాసిపెట్టుకోండని ధీమా వ్యక్తం చేశారు. పైగా పార్టీలో చేరేవాళ్లంతా గెలుపు గుర్రాలేనని తెలిపారు. మరోవైపు, బీజేపీ సీనియర్ నేత, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు లక్ష్మణ్ కూడా పార్టీలో చేరికలపై స్పందించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు గుర్రాలనే పార్టీ తరపున బరిలోకి దింపుతామని చెప్పారు.

## దళితబంధు బీఆర్ఎస్ బంధుగా మారింది

తెలంగాణలో దళితబంధు పథకం బీఆర్ఎస్ బంధుగా మారిందని రాష్ట్ర బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి విమర్శించారు. దళితబంధులో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కమిషన్లు తీసుకుంటున్నారని ఆరోపించారు. మాఫియా మాదిరి బీఆర్ఎస్ నేతలు దోపిడీలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. బయ్యారంలో స్టీల్ ఫ్యాక్టరీ కడతామని కేసీఆర్ కుటుంబసభ్యులు ఉత్తరకుమార ప్రగల్భాలు పలికారని, ఇప్పటి వరకు ఫ్యాక్టరీ ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. మీరు పుట్టింది తెలంగాణ సమాజం కోసం కాదని... మీ కుటుంబం కోసం మాత్రమేనని మండిపడ్డారు. పోలీసు అధికారులు వారి కనుసన్నల్లో పని చేసేలా కేసీఆర్ కుటుంబం చేసుకుందని కిషన్ రెడ్డి విమర్శించారు. ఖమ్మం జిల్లాలో అక్రమాలను ప్రశ్నిస్తున్న వారిపై మంత్రి పువ్వాడ అజయ్ వేధింపులకు పాల్పడుతున్నారని అన్నారు. కమ్యూనిస్టు కుటుంబంలో పుట్టిన అజయ్ ఇంత సంపదను ఎలా సంపాదించారని ప్రశ్నించారు. సొంత పార్టీ నేతలను కూడా అజయ్ వేధిస్తున్నాడని దుయ్యబట్టారు. ఈ నెల 27న ఖమ్మంలో నిర్వహించే సభకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా వచ్చే అవకాశం ఉందని చెప్పారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండూ ఒకటేనని అన్నారు.

## గన్నవరంలో లోకేష్ బహిరంగ సభను జయప్రదం చేద్దాం: ప్రత్తిపాటి

● జనసమీకరణపై గుడివాడ తెదేపా శ్రేణులకు ప్రత్తిపాటి దిశానిర్దేశం



**శుభ తెలంగాణ : (పల్నాడు జిల్లా) ఆగస్టు 19 :**రాష్ట్రంలో అధికార వైకాపా అరాచకాలపై ప్రజల తరఫున పోరాడుతూ వారికి భరోసా కల్పిస్తూ తెదేపా ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర సాగుతోందని మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. ఈ నెల 22న గన్నవరంలో జరగనున్న లోకేష్ భారీ బహిరంగ సభను జయప్రదం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని ప్రత్తిపాటి కోరారు. గన్నవరంలో జరగనున్న లోకేష్ బహిరంగ సభకు జనసమీకరణపై గుడివాడ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ ఇంచార్జ్ రవి వెంకటేశ్వరరావు గారితో, వెనిగళ్ల రాము గారితో వారి గృహము వద్ద మాట్లాడి గుడివాడ పట్టణం, మండలాల తెదేపా నాయకులు, కార్యకర్తలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ ఈ నెల 22న గన్నవరంలో లక్షలాది మందితో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. యువగళం పాదయాత్రను యువనేత లోకేష్ ప్రజాగళంగా మార్చారని అన్నారు. గన్నవరంలో జరగనున్న భారీ బహిరంగ సభకు పెద్దఎత్తున తెదేపా శ్రేణులు తరలిరావాలని సూచించారు. యువగళం పాదయాత్ర గన్నవరం నియోజకవర్గంలో నిర్వహణపై రాష్ట్రవ్యాప్తంగా చర్చ జరిగేలా విజయవంతం చేయాలని అన్నారు. గన్నవరంలో బహిరంగ సభ మరో ముందడుగు కావాలని ప్రత్తిపాటి సూచించారు. గుడివాడ నియోజకవర్గం నుంచి పెద్దఎత్తున మహిళలు, రైతులు, యువత తరలివచ్చి పాదయాత్రకు సంఘీభావం తెలపాలని.. జిల్లాలో లోకేష్ యాత్ర ముగిసే వరకు నాయకులు, కార్యకర్తలు ఆయన వెంటే ఉండాలని సూచించారు. గుడివాడ పట్టణంతో పాటు మండలాల నుంచి జనసమీకరణ భారీగా నీళ్ళు ఉండేలా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని ప్రత్తిపాటి తెలిపారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేసి విజయవంతానికి కృషి చేయాలని కోరారు.

## తప్పిపోయిన బాలుడిని సురక్షితంగా తల్లితండ్రులకు అప్పగించిన ఎస్సై



**కంభం ఆగస్ట్ 18 శుభ తెలంగాణ :**ప్రకాశం జిల్లా కంభం మండలం గణేష్ నగర్ కి చెందిన సరోజా భర్త రమణయ్య అను ఆమె తన కుమారుడు అయిన వినయ్ తేజ(14) శుక్రవారం ఉదయం 8 గం।।ల సమయంలో మొబైల్ ఫోన్ తీసుకుని ఇంటి నుండి బయటకి వెళ్ళాడని, ఫోన్ చేస్తున్నప్పటికీ స్పందించటం లేదని తల్లితండ్రులు భయభ్రాంతులకు గురై స్థానిక కంభం పోలీస్ స్టేషన్లో ఎస్సై నాగమలేశ్వర రావు కి ఫిర్యాదు చేయగా.ఫిర్యాదు స్వీకరించిన ఎస్సై నాగమలేశ్వర రావు కనిపించకుండా పోయిన వినయ్ తేజ వద్ద ఉన్న సెల్ ఫోన్ టవర్ లొకేషన్ సహాయంతో తప్పిపోయిన బాలుడు ని గుర్తించి వారి తల్లితండ్రులకు సురక్షితంగా అప్పగించారు.స్పందించి త్వరగా తమ కుమారుడిని వారి వద్దకు చేర్చిన వినయ్ తేజ తల్లితండ్రులు మరియు బంధుమిత్రులు ఎస్సై నాగమలేశ్వర రావు కి కృతజ్ఞతలు తెలిపారు.

## దత్తసాయి సన్నిధి లో చిన్నారులచే శ్రావణమాస వరలక్ష్మి పూజ





**శుభ తెలంగాణ :పల్నాడు ఇంఛార్జ్ ఆగస్టు 19 :**చిలకలూరిపేట సుబ్బయ్య తోట లో శ్రీ దత్త సాయి అన్నదాన సమాజము మరియు జయ జయ సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో వేంచేసియున్న శ్రీ దత్త సాయి సన్నిధి లో శ్రావణ మాసం మొదటి శుక్రవారం సందర్భముగా ప్రత్యేక పూజలు జరిగినాయి. అమ్మవారికి మహా లక్ష్మి మంత్ర పారాయణ, చిన్నారులచే కుంకుమ పూజ, శ్లోక పారాయణ జరిగింది. అనంతరం తీర్థ ప్రసాద వినియోగం జరిగింది. ఈ కార్య క్రమం లో శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. నిర్వాహకులు పూసపాటి బాలాజీ మాట్లాడుతూ శ్రావణ మాసం మహిళ భక్తులకు, ముత్తైదువులకు ప్రీతికరమైన మాసం ఈ మాసం మొత్తం సంపదలకు నిలయమైన మహాలక్ష్మి అమ్మవారి పూజ నిర్వహించి, సౌభాగ్యాలు బాగుండాలని ప్రతి మహిళ తల్లి కోరుకుంటుంది అని తెలిపారు. ఈ కార్య క్రమంలో మహిళ భక్తులు, విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు.

# వరల్డ్ టూరిజంలో ఏపీకి ప్రత్యేక స్థానం రావాలి: సీఎం జగన్

**శుభ తెలంగాణ : పల్నాడు ఇంఛార్జ్ ఆగస్టు 19:**
ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం విజయవాడలో పర్యటించారు. గుణదలలో నూతనంగా నిర్మించిన హయత్ ప్లేస్ హోటల్‌ను సీఎం జగన్ ప్రారంభించారు..

హయత్ ప్లేస్ హోటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో హోంశాఖమంత్రి తానేటి వనిత, విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, పర్యాటకశాఖ మంత్రి ఆర్‌కే రోజా, గృహనిర్మాణశాఖ మంత్రి జోగి రమేష్, హోటల్ హయత్ ప్లేస్ ఛైర్మన్ ఆర్ వీరా స్వామి, ఉన్నతాధికారులు, పలువులు ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సీఎం జగన్ ఏమన్నారంటే...

హయత్ ఛైర్మన్ వీరస్వామి, హయత్ ఇంటర్నేషనల్ ఏరియా ప్రెసిడెంట్ శ్రీకాంత్, మేనేజింగ్ డైరెక్టర్ సాయికార్తీక్‌లతో పాటె ఈ ప్రాజెక్టులో మమేకమైన అందరికీ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు సీఎం జగన్

విజయవాడలోనే కాకుండా ఆంధ్రరాష్ట్రమంతా ఇలాంటి ప్రసిద్ధి చెందిన బ్రాండ్స్, ప్రముఖ హోటల్స్ వచ్చి...

ఆంధ్రరాష్ట్రం కూడా గ్లోబల్ ప్లాట్‌ఫాంమీద, ప్రపంచ పర్యాటక మ్యాప్‌లో ఒక ప్రత్యేకమైన స్థానం పొందాలని...

మంచి టూరిజం పాలసీని తీసుకువచ్చాం. మంచి టూరిజం పాలసీని తీసుకునిరావడమే కాకుండా.. మంచి చైన్ హోటల్స్‌ను కూడా ప్రోత్సహిస్తూ వచ్చాం.

ఒబెరాయ్‌తో మొదలుకుని ఇవాళ ప్రారంభం చేసుకుంటున్న హయత్ వరకు దాదాపు 11 పెద్ద బ్రాండ్లకు సంబంధించిన సంస్థలన్నింటినీ ప్రోత్సహిస్తూ ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ పర్యాటక మ్యాప్‌లో పెట్టేందుకు అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నాం.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

**శుభ తెలంగాణ :** చిలకలూరిపేట రూరల్ మండలం, బొప్పూడి గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు షేక్ మస్తాన్ వలి కుమారుని వివాహం ఇటీవల జరగగా ఈ రోజు వారి ఇంటికి వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు. ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట రూరల్ మండలం అధ్యక్షులు జువ్వాజి మదన్ మోహన్, యడ్లపాడు మండలం అధ్యక్షులు కామినేని సాయి బాబు, నియోజకవర్గ రైతు అధ్యక్షులు అంబటి సోంబాబు, గోపాళ్ళం నాగేశ్వరరావు, గుంటూ కోటేశ్వరరావు, చెన్నంశెట్టి పద్మ, నాగబైరు శ్రీకాంత్, షేక్ అలీమ్, షేక్ మస్థానయ్య పలువురు నాయకులు విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు.



## మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి విడదల రజని




**శుభ తెలంగాణ పల్నాడు ఇంఛార్జ్ ఆగస్టు 19:**చిలకలూరిపేట పట్టణంలోని ఈరోజు గ్రాండ్ వెంకటేష్ లో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజని నేతృత్వంలో నియోజకవర్గ పరిశీలకులు లాల్ పురం రాము మరియు మండల జె.సి.యస్ ఇంఛార్జీలు నియోజకవర్గంలోని సచివాలయ కన్వీనర్లు, పార్టీ సీనియర్ నాయకులతో జరిగిన చిలకలూరిపేట నియోజకవర్గ జె.సి.యస్.నమోదు శిబిరం.

## బాల్య వివాహాలను ఆపండి- బాలల హక్కులను కాపాడండి

**శుభ తెలంగాణ :హనుమంతునిపాడు ఆగస్ట్18:** బాల్య వివాహాలను ఆపి బాలల హక్కులు కాపాడాలని ప్రకాశం జిల్లా ఎస్ బి సి సి కోఆర్డినేటర్ కిరణ్ కుమార్ అన్నారు. శుక్రవారం ప్రకాశం జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్,జిల్లా ఎస్ పి మల్లికా గర్గ్ ఆదేశాల మేరకు ప్రకాశం జిల్లా ఎస్ బి సి సి సెల్, మండల న్యాయ సేవాధికార సంస్థ గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హనుమంతునిపాడు మండల పరిధిలోని ముప్పాళ్ళపాడు గ్రామంలో ని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల నందు విద్యార్థులకు,గ్రామ సచివాలయంలో గ్రామస్తులకు బాల్య వివాహాల నిషేధంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ బి సి సి జిల్లా కోఆర్డినేటర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ 18 సంవత్సరాల కంటే తక్కువ వయసున్న బాలిక మరియు 21 సంవత్సరాల కంటే తక్కువ వయసున్న బాలుడి పెళ్లిళ్లను బాల్య వివాహ నిషేధ చట్టం, 2006 నిషేధిస్తుందని తెలిపారు. ఈ శ్రావణమాసంలో పెళ్లి ముహూర్తాలు ఎక్కువగా ఉండడంతో బాల్య వివాహాలు జరుగుతాయేమో అనే ఉద్దేశంతో ముందుగానే గ్రామాలలో బాల్యవివాహాల నిషేధంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని బాల్యవివాహాల నిషేధ చట్టమును ఉల్లంఘించి బాల్య వివాహాలు జరిపినట్లైతే ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించిన వారికి చట్ట ప్రకారం జైలు శిక్షలు విధిస్తారని అన్నారు.బాల్య వివాహలతో చెడు ప్రభావాలు తీవ్రమైన ఆరోగ్య ప్రమాదాలు,హెచ్ఐవి,రక్తహీనత, స్త్రీ జననేంద్రియ సమస్యలు ఏర్పడతాయని 15 నుంచి 19 సంవత్సరాల వయస్సులో గర్భం బాలికలలో మరణం లేక వైకల్యాకు ఒక ప్రధాన కారణం అవుతుందని అమ్మాయిల విద్యా సాంఘిక మరియు ఆర్థిక వృద్ధి ఆగిపోతుందని అవగాహన కలిగించారు.ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు సమాచారం అందినట్లయితే టోల్ ఫ్రీ నెంబర్ 112 సమాచారం అందించాలని తెలిపారు. సమాచారం అందించిన వారి వివరములు గోప్యంగా ఉంచుతారని తెలియజేస్తూ తప్పనిసరి వివాహన చట్టం, ఫోక్సో చట్టంపై అవగాహన కలిగించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, మహిళా పోలీస్ కె. వెంకటేశ్వరమ్మ,ఆరోగ్యశాఖ ఎం ఎల్ హెచ్ పి ఎస్.కె బాజీ సాహెబ్,గుడ్ హెల్ప్ ఫౌండేషన్ చైర్మన్ ప్రవీణ్ కుమార్,ఎస్ బి సి సి జిల్లా సభ్యులు పారా లీగల్ వాలంటీర్ గుడ్ హెల్ప్ రమేష్ బాబు, అంగన్వాడీ కార్యకర్త ఎం సుజాత,తదితరులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రఫీ గొప్పకళ- ఎస్సై జగదీష్

ఫోటోగ్రఫీ గొప్ప కళ అని, ఒక్క ఛాయాచిత్రం వేల భావాలకు నిదర్శనమని ఎస్సై జగదీష్ తెలిపారు.





**శుభ తెలంగాణ :**శుక్రవారం డివిజన్ కేంద్రంలోని చాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో తొర్రూరు మండల ఫోటో , వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం చేపట్టారు.

ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు సాధు సుమన్ వర్కింగ్ ప్రెసిడెంట్ దేవరకొండ కృష్ణ ప్రసాద్ కార్యదర్శి మెరువు కర్ణాకర్ కోశాధికారి కాసర్ల రవికుమార్ పదవీకాలం పూర్తి కాగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. తొరూర్ మండల నూతన అధ్యక్షులుగా మేరుగు కరుణాకర్, ప్రధాన కార్యదర్శిగా కాసర్ల రవికుమార్, కోశాధికారిగా పస్తం సాయికిరణ్ గౌరవ అధ్యక్షులుగా మాచర్ల వెంకన్న ముఖ్య సలహాదారులు ఎల్లారెడ్డి వెంకటాద్రి సంతోష్ మండల ఉపాధ్యక్షులు వినయ్ పవన్ సహాయ కార్యదర్శులు శంకర్ సిద్ధూ రామరాజ్ ప్రమాణ స్వీకారం చేశారు.

ఈ సందర్భంగా ఎస్సై జగదీష్ మాట్లాడుతూ....

చరిత్ర మొదలు నేటి వరకూ ప్రపంచంలో జరిగే ప్రతీ సంఘటన ఫోటోగ్రాఫర్ చేతి నైపుణ్యం వల్లే నేడు చరిత్ర రూపంలో సజీవ సాక్ష్యంగా కన్పిస్తున్నాయని తెలిపారు.

ఒక ఛాయాచిత్రం వందల పదాలకు సమానమని, అపురూపమైన దృశ్యానికి నిదర్శనం ఛాయాచిత్రమని పేర్కొన్నారు.

మధురమైన జ్ఞాపకాలను గుర్తు చేసేది ఒక్క ఫోటో మాత్రమేనని, ఫోటోలు తీయడం అద్భుత కళ అని అన్నారు. సమాజ అభివృద్ధిలో ఫోటోగ్రాఫర్ల పాత్ర కీలకమని కొనియాడారు. ప్రతి సన్నివేశాన్ని గుర్తుండిపోయేలా ఫోటో గ్రాఫర్లు తీసిన ఫోటోలు భావితరాలకు మధురమైన స్మృతులుగా మిగిలిపోతున్నాయన్నారు. మనం ఏ కార్యక్రమం చేపట్టిన ఫోటోగ్రాఫర్ ఉండడం ఎంతో ముఖ్యంగా మారిపోయిందన్నారు. ఫోటోగ్రాఫర్ వృత్తి అనేది ఒక గొప్ప కళ అని కొనియాడారు.

ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు నీలం రమేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కల్లూరి నాగేంద్రా చారి మాట్లాడుతూ...

ఫోటో, వీడియో గ్రాఫర్స్‌కు మేలు జరిగేలా తెలంగాణ సర్కార్ ఒక పథకాన్ని తీసుకవచ్చి, ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. కరోనా కారణంగా అంతా ఆర్థికంగా చితికిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఫోటోగ్రాఫర్లకు ఆదరణ లేకుండా పోతోందన్నారు. తెలంగాణ ఉ ద్యమంలో ఫోటోగ్రాఫర్ల పాత్ర అత్యంత కీల మైందన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మోజు వెంకన్న చారి,ఉమ్మడి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు నాసర్ జిల్లా కోశాధికారి గంగుల యాదగిరి, జిల్లా ఉపాధ్యక్షులు రమాకాంత్ సభ్యులు కార్యవర్గ సభ్యుడు సురేష్ సినియర్ ఫోటోగ్రాఫర్స్ యాకన్న హరి మోహన్ చారి దశరథ వహీద్ శ్రీనివాస్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

TELTEL/2017/72695
ఉన్నది ఉన్నట్లుగా రాసే తెలుగు దినపత్రిక

# దసరా నాటికి గృహ ప్రవేశాలు



**శుభ తెలంగాణ : పల్నాడు ఇంఛార్జ్ ఆగస్టు 19:**పసుమర్రు లే అవుట్‌లో కనీసం 1500 ఇళ్లు పూర్తయ్యేలా చర్యలు
జగనన్న ఆశయాలు నెరవేర్చాల్సిన బాధ్యత అందరిదీ
లేఅవుట్లలో వెంటనే వసతులు సమకూర్చాలి
సొంత స్థలాల్లో ఇళ్లు కట్టుకుంటున్నవారికి బిల్లులు వెంటనే ఇవ్వాలి
పేదలంతా ఇళ్లు నిర్మించుకునేలా చొరవచూపండి
రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖమంత్రి విడదల రజిని
చిలకలూరిపేటనియోజకవర్గంలో ఇళ్ల నిర్మాణాలపై మంత్రి సమీక్ష
పసుమర్రు లే అవుట్ క్షేత్రస్థాయి పరిశీలన
మోడల్ కాలనీలుగా చిలకలూరిపేట అర్బన్ లే అవుట్లుః హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ లక్ష్మీషా

నియోజకవర్గంలో జగనన్న కాలనీల్లో ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ఇళ్లన్నీ దసరా నాటికి పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని ఆదేశాలు జారీ చేశారు. పేదలందరికీ ఇళ్లు.. పథకంలో భాగంగా చిలకలూరిపేట నియోజకవర్గంలో నిర్మాణంలో ఉన్న ఇళ్లకు సంబంధించి పూర్తి స్థాయి సమీక్ష సమావేశాన్ని మంత్రి నిర్వహించారు. తొలుత పసుమర్రు లే అవుట్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మంత్రితోపాటు అధికార యంత్రాంగం మొత్తం క్షేత్రస్థాయి సందర్శనకు వెళ్లారు. ఈ సందర్భంగా మంత్రి విడదల రజిని మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణాన్ని వేగవతంగా చేయాలని చెప్పారు. దసరా నాటికి కనీసం1500 ఇళ్ల నిర్మాణం పూర్తికావాలని చెప్పారు. అన్ని లే అవుట్లలో ప్రజల అవసరాలకు తగినట్లుగా మంచినీటి వసతి కల్పించాలని తెలిపారు. కరెంటు, డ్రెయిన్లు, రోడ్ల నిర్మాణాలు పూర్తి కావాలని పేర్కొన్నారు. ఇప్పటికే ఆయా వసతులన్నీ సమకూర్చామని, ఇంకా ఎక్కడైనా అవసరం ఉంటే పనులు వెంటనే మొదలు పెట్టాలని ఆదేశించారు.

ఇళ్లు లేని పేదలు ఉండటానికి వీల్లేదు

నియోజకవర్గంలో ఇళ్లు లేని పేదలు ఉండటానికి వీల్లేదని మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆశయాలను నెరవేర్చాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పేర్కొన్నారు. సొంత స్థలాల్లో ఇళ్లు నిర్మించుకుంటున్నవారికి పూర్తిస్థాయిలో సహకరించాలని చెప్పారు. వారికి బిల్లులు వెంటనే మంజూర్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. పసుమర్రు లే అవుట్‌కు అప్రోచ్ రోడ్డును అభివృద్ధి చేయాలన్నారు. నియోజకవర్గంలో ఇళ్లు మంజూరుయి కూడా .. నిర్మాణాలను మొదలుపెట్టని లబ్ధిదారులతో వెంటనే సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. వారితో మాట్లాడి వెంటనే ఇళ్ల నిర్మాణాలు మొదలుపెట్టేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

అన్ని విధాలుగా అండగా ఉంటాంః లక్ష్మీషా

హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ మాట్లాడుతూ అన్ని విధాలుగా లబ్ధిదారులకు అండగా ఉంటామని చెప్పారు. బిల్లులు వెంటనే మంజూరయ్యేలా చూస్తామన్నారు. చిలకలూరిపేట అర్బన్ పరిధిలో పసుమర్రులో అభివృద్ధి చేసిన లే అవుట్ రాష్ట్రంలోనే అతి పెద్ద వాటిల్లో ఒకటని, ఇక్కడి లే అవుట్లు మొత్తాన్ని మోడల్ కాలనీలుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. పల్నాడు జిల్లా కలెక్టర్ లతోటి శివశంకర్ మాట్లాడుతూ లే అవుట్లకు అప్రోచ్ రోడ్లను వెంటనే అభివృద్ధి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో హౌసింగ్ విభాగానికి చెందిన ఉన్నతాధికారులు, నియోజకవర్గంలోని అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు హాజరయ్యారు.

# అర్హులైన జర్నలిస్టులందరికీ త్వరలో ఇళ్ల పట్టాలు

- ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం
- బాలినేని



**శుభ తెలంగాణ : ఒంగోలు ప్రతినిధి ఆగస్ట్18:**ఒంగోలు నగరంలో అర్హులైన జర్నలిస్టులందరికీ త్వరలో ఇళ్ల పట్టాలు ఇస్తామని మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం పురస్కరించుకొని డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫోరం ఒంగోలు డివిజన్ ఆధ్వర్యంలో మీడియా ఫోటోగ్రాఫర్లు , వీడియో జర్నలిస్టుల సత్కార సభ స్థానిక సంతపేట ఆర్కిడ్స్ హైస్కూల్లో శుక్రవారం జరిగింది. కార్యక్రమానికి డి జె ఎఫ్ ఒంగోలు డివిజన్ కార్యదర్శి జి శివాజీ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో డిజిటల్ మీడియా పాత్ర పెరిగిపోయిందన్నారు. కానీ ఈ రంగంలో నిజమైన వార్తలు కంటే నకిలీ వార్తలే ఎక్కువ ప్రచారం అవుతున్నాయన్నారు. నకిలీ వార్తలను నిర్ధారించుకుని ప్రచురం చేయాలని సూచించారు. ఒంగోలు నగరంలో త్వరలో ముఖ్యమంత్రి ద్వారా ఇవ్వనున్న ఇళ్ల స్థలాల్లో అర్హులైన జర్నలిస్టులు అందరికీ ఇళ్లస్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారు. డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫోరం ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. డి జే ఎఫ్ కు సహాయ సహకారాలు అందిస్తామని బాలినేని తెలియజేశారు. ఒంగోలు మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం నేపథ్యంలో జర్నలిజం లో వేగం పెరిగింది అన్నారు. జర్నలిస్టులు ప్రచురించే వార్తల్లో నిజ నిర్ధారణ చేసుకోవాలన్నారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా ఫోటోగ్రాఫర్లు వీడియో జర్నలిస్టులను సత్కరించడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఒంగోలు డిఎస్పి వి నారాయణస్వామి రెడ్డి చదలవాడ పశుక్షేత్రం డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ బి రవి ప్రసంగించారు. అనంతరం ఒంగోలు నగరంలోని మీడియా ఫోటోగ్రాఫర్లు వీడియో జర్నలిస్టులను ఘనంగా సత్కరించి సర్టిఫికెట్లు బహుకరించారు. కార్యక్రమంలో ఆర్కిడ్స్ హై స్కూల్ సెక్రటరీ కరస్పాండెంట్ అజయ్ బాబు, జిల్లా నాయకులు డాక్టర్ నూకతో రవికుమార్, బొడ్డు శ్రీనివాసరావు, ఎల్ రాజు, సాంస్కృతి కార్యదర్శి నూకతోటి శరత్ బాబు, ఒంగోలు డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు పూజల శ్రీనివాస్, జి శివాజీ, ఉపాధ్యక్షులు ఉ బ్బా అశోక్ కోశాధికారి పి సురేంద్ర బాబు, కార్యవర్గ సభ్యులు శ్రీనివాసరావు, తెలగతోటి భరత్ కుమార్, ఎస్ ఎస్ సంజీవరాజు, మీడియా ఫోటోగ్రాఫర్లు వీడియో జర్నలిస్టులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గం

- తొర్రూరులో ఆయన విగ్రహానికి పూలమాలవేసి పుష్పాంజలి ఘటించిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.
- అనంతరం తొర్రూరు పెద్ద వంగర మండలం కాన్వాయి గూడెం లలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి దయాకర్ రావు.



**శుభ తెలంగాణ :**

- ఈ రెండు సందర్భాలలో వేరువేరుగా మంత్రి మాట్లాడారు.
- మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కామెంట్స్:
- సర్దార్ సర్వాయి పాపన్న గొప్ప పోరాట యోధుడు
- సామాన్య కుటుంబం లో పుట్టి, అతి గొప్ప స్థాయికి ఎదిగిన వ్యక్తి
- ఆయన కేవలం వ్యక్తి మాత్రమే కాదు శక్తి
- నిజాం పాలన పై తిరుగుబాటు చేసి, ఆ పాలన పై యుద్ధం ప్రకటించారు
- ఆయన మన ప్రాంతంలో పుట్టడం మన అదృష్టం
- ఆయన పోరాటం భావి తరాలకు స్ఫూర్తి
- అందుకే సర్వాయి పాపన్న జయంతి, వర్ధంతి లను ప్రభుత్వమే నిర్వహిస్తున్నది
- సీఎం కెసిఆర్ మనసున్న మహారాజు హైదరాబాద్ లో 5 ఎకరాల స్థలం లో సర్వాయి పాపన్న పేరుతో ఒక భవనం ఏర్పాటు చేస్తున్నారు
- పాలకుర్తి నియోజకవర్గంలో నేను ప్రతి గ్రామంలో గౌడ కమ్యూనిటీ హాలు కట్టించాను
- గిరక తాళ్ళు ఏర్పాటు చేయాలి. కల్లు బాగా వస్తుంది
- 2 ఏళ్ళ కింద నేను పాలకుర్తి నియోజకవర్గం లో గిరక తాళ్ళు పెట్టించాను
- ఈ దిశగా గౌడ సోదరులు ఆలోచించాలి
- సీఎం గారు గౌడల కోసం ఎంతో చేస్తున్నారు
- వైన్ షాపుల్లో 15శాతం రిజర్వేషన్లు కల్పించారు
- కంఠ మహేశ్వర దేవుడి పేరున నియోజకవర్గం లో 20కి పైగా గుడులు కట్టించాను
- గౌడలు అన్ని రంగాల్లో ముందున్నారు
- పాపన్న పేరు నిలిపే విధంగా గౌడల పనితీరు ఉంది.
- మీ పిల్లలను బాగా చదివించుకోవాలి
- మీ పిల్లలు మీరు ఉన్నత స్థానాలకు చేరుకోవాలి
- సమాజంలో అన్ని వర్గాల ప్రజలు బాగుపడితేనే రాష్ట్రం దేశం బాగుపడుతుంది.
- గౌడలకు అభినందనలు! శుభాకాంక్షలు!!
- అనంతరం మంత్రి కాన్వాయ్ గూడెంలో పరువురికి కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.
- ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేద ఇంటికి పెద్దన్న లా కెసిఆర్, పెళ్లిళ్లకు కూడా ఆర్థిక సహాయం అందిస్తూ తన గొప్పతనాన్ని చాటుకుంటున్నారని తెలిపారు. అలాగే పాలకుర్తి నియోజకవర్గం లో జరుగుతున్న అభివృద్ధిని మంత్రి ప్రజలకు వివరించారు.
- ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు గౌడ సంఘాల ప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్ళు లేని పేదలను మోసం చేస్తున్న కేసీఆర్ ప్రభుత్వం

**తొర్రూర్ డివిజన్ శుభ తెలంగాణ :**ప్రజాకంఠక విధానాలతో ఇళ్ళు లేని పేదలను మోసం చేస్తున్న కేసీఆర్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగ రామ్మోహన్ రెడ్డి పెదగాని సోమయ్య అన్నారు. పాలకుర్తి రాజీవ్ చౌరస్తాలో సుమారు గంటన్నర పాటు జరిగిన బీజేపీ ధర్నా రాస్తారోకో కార్యక్రమంలో మాట్లాడుతూ నియోజకవర్గం లో నేటివరకు నలుగువేల పై చిలుకు నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ లు మంజూరు అయినా వారికి కేటాయించకపోవడం శోచనీయమని అన్నారు. స్థానికంగా డబ్బులకు కక్కుర్తి పడ్డ బిఆర్ఎస్ కాంట్రాక్టర్ లు డబుల్ బెడ్ రూమ్ లను నాసిరకంగా నిర్మిచారని అన్నారు. మంత్రి దయాకర్ రావు ఇళ్ల పంపిణి ప్రక్రియమొత్తం నిబంధనలకు విరుద్ధంగా ఇష్టారాజ్యాంగ వ్యవహరిస్తున్నారని అన్నారు. గృహలక్ష్మి పథకం పేరుతో కేసీఆర్ మరో మోసానికి తెరలేపారని కులం సర్టిఫికెట్ లు రేషన్ కార్డులు ఇవ్వకుండా గృహలక్ష్మి ఎలా దరఖాస్తు చేసుకోవాలని ప్రశ్నించారు. రహదారి పై వాహనాలు నిలిచిపోవడంతో రాస్తారోకో లో పాల్గొన్న నాయకులు బలవంతంగా అరెస్టు చేసేక్రమంలో తోపులాట జరిగింది బిజెపి నాయకులను పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ర శ్రీనివాస్ రెడ్డి, ఉమ్మడి వరంగల్ జిల్లా శిక్షణా తరగతుల కన్వీనర్ పాకనాటి దామోదర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు దొంగరి మహేందర్, నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జాయింట్ కన్వీనర్ సుంకరనేని కోటేశ్వర్,జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాము గౌడ్,జిల్లా కార్యదర్శి సాయిని ఝాన్సీ, పాలకుర్తి,తొర్రూరు అర్బన్, తొర్రూరు రూరల్, కొడకండ్ల మండలాల అధ్యక్షులు కమ్మగాని శ్రీకాంత్, పల్లెకుమార్, బచ్చు సురేష్, పులిగిల్ల ఉపేందర్ నాయకులు మారం రవికుమార్, కడుదుల నిరంజన్, సత్తేన్న, నర్సింహచారి ఐర్నేని రామారావు,కాసాని సత్తన్న, శివ, సోమేశ్వర్ పప్పిషట్టి సంతోష్ , రాజోజు నరసింహ చారి,ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.



# బహుజన వీరుడు సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ ఉద్యమ స్ఫూర్తితో బహుజనులకు రాజ్యాధికారం సాధిస్తాం



**బిఎస్పీ జిల్లా అధ్యక్షులు అభినాయక్ తేజవత్**

**శుభ తెలంగాణ :**బహుజన వీరుడు సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ ఉద్యమ స్ఫూర్తితో బహుజనులకు రాజ్యాధికారం సాధిస్తాం అని బహుజన్ సమాజ్ పార్టీ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు అభినాయక్ తేజవత్ అన్నారు. శుక్రవారం మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ అసెంబ్లీ మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని బహుజన్ సమాజ్ పార్టీ డోర్నకల్ నియోజకవర్గ కార్యాలయంలొ బిఎస్పీ మరిపెడ మండల అధ్యక్షులు జినక కృష్ణమూర్తి అధ్యక్షతన సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ 373 వ, జయంతి ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి బిఎస్పీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తేజవత్ అభినాయక్, ఐనాల పరశురాములు లు పాల్గోని వారు మాట్లాడుతూ మూడు వందల ఏళ్ల క్రితమే మొఘల్ సామ్రాజ్యాన్ని భూస్థాపితం చేసి బహుజన వర్గాల కోసం పోరాటం చేసిన ధీరుడు సర్ధార్ సర్వాయి పాపాన్న గౌడ్., దోపిడిదారులను అంతమొందించి దొరల పాలనకు చరమగీతం పాడిన గొప్ప వీరుడు సర్వాయి పాపన్నగౌడ్. ఏ ఒక్క కులానికో, ఏ ఒక్క వర్గానికో కాకుండా అన్ని కులాలను కలుపుకపోయి బహుజన రాజ్య స్థాపనకు కృషి చేసిన అధినేత సర్ధార్ సర్వాయి పాపన్నగౌడ్. కొన్ని వందల సంవత్సరాల క్రితమే గోల్కొండను ఏలిన బహుజన చక్రవర్తి సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్. తెలంగాణ లొ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మత మైనార్టీలు, అగ్రకుల పేదలు కలిసికట్టుగా ఆరెస్పి నాయకత్వంలొ బహుజన రాజ్యాధికారాన్ని సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో బిఎస్పీ మహిళ జిల్లా కో కన్వీనర్ భాషిపంగు నవత, బిఎస్పీ మండల నాయకులు ఏడెల్లి అఖిల్, నాయకులు ఎస్కె యాకుబ్ జాని,కుసుమ వీరన్న, కుమ్మరికుంట్ల పాపులు,మురళి, పాషా, కారంపూడి గవాస్కర్, దారావత్ వినోద, సాధిక్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

**శుభ తెలంగాణ :**గీసుగొండ మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో మండల స్థాయి కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ. ఇనగాల వెంకట్రాంరెడ్డి హాజరయ్యారు. కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి హనుమాండ్ల ఝాన్సి రెడ్డి గారి జన్మదిన వేడుకలు





**శుభ తెలంగాణ :**పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి శ్రీ హనుమాండ్ల ఝాన్సి రెడ్డి గారి జన్మదినం సందర్భంగా నేడు పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలోని రెడ్డి గార్డెన్ లో పాలకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో జనగామ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సోజన్యంతో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు. అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సంద్భంగా ఝాన్సి రెడ్డి గారు మాట్లాడుతూ రక్త దానం చేసి ప్రణ దతలుగా నిలుస్తున్న యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఈ పాలకుర్తి నియోజకవర్గ యువకులకు ప్రజలకు మాయ మాటలు చెప్పి మోసం చేస్తున్న నాయకుడు దయాకర్ రావు అని, యువకుల పక్షాన కానీ నిరుద్యోగుల పక్షాన కానీ ఇక్కడ మాట్లాడింది లేదని ఈ సారి పాలకుర్తి నియోజకవర్గ యువకులు ఏకమై నియంత దయాకర్ రావును ఓడించాలని పిలుపు నిచ్చారు. చదువుకోవడానికి కనీసం ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో లేదని విమర్శించారు.రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ధరావత్ రాజేష్ నాయక్, పాలకుర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసు హరీష్, కొడకండ్ల మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యకేష, పెద్ద వంగర మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు హరికృష్ణ గౌడ్, ఎన్ యస్ యు ఐ నాయకులు రాజేష్ యాదవ్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గోనె మహేందర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు వంశీ కృష్ణ, కొల వేణు శ్రీను నాయక్,బక్క రాజు,ముస్కు అనిల్, ప్రభాకర్, తిరుపతి, గడ్డం బాబు,హరిలాల్ ,దేవేందర్,పులి భాస్కర్,రాము అశోక్తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# నూతన దోవతి వస్త్రాలంకరణకు హాజరైన జర్నలిస్ట్ రాష్ట్ర నాయకులు

- సివిఆర్ రిపోర్టర్ గిరికత్తుల శ్రీనివాస్ మనవడు మనవరాండ్ల ధోవతి, నూతన వస్త్రాలంకరణకు, హాజరైన టిడబ్ల్యూజేయు (ఐజేయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాడి పెళ్లి మధు



**శుభ తెలంగాణ :**మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని, సివిఆర్ రిపోర్టర్ గిరికత్తుల శ్రీనివాస్ గౌడ్, గారి మనువడు, మనుమరాళ్ల, నూతన పుష్ప వజ్రాలంకరణ,మరియు ధోవతి కట్టు,కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మరియు జిల్లా, తొర్రూర్ డివిజన్ ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు మిత్రులు .ఈ కార్యక్రమంలో గాడిపెల్లి మధు(ఐజేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి),తిరుపతి రెడ్డి(ఐజేయు రాష్ట్ర నాయకులు),లకావత్ యాదగిరి నాయక్(ఐజేయు దాడుల కమిటీ జిల్లా కన్వీనర్) బోగోజు సురేష్,జిలికర రాజు,దురుసోజు వీరాంజనేయులు,పోల్ రాజు,తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాడిపళ్ళి మధు గారు మాట్లాడుతూ ఈరోజు గిరి కత్తుల శ్రీనివాస్ గారి మనవడు మనవరాలు ఫంక్షన్ కు రావడం చాలా సంతోషంగా ఉంది దీంతోపాటు మన జర్నలిస్ట్ మిత్రులను కలుసుకోవడం వారి మనోభావాలను తెలుసుకొని గడపడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఈరోజు సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని పురస్కరించుకొని వారి స్మృతులను గుర్తు చేయడం జరిగింది.

# నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన దండెం రాంరెడ్డి

- తన ట్రస్టు నుండి 10,000వేల రూపాయల ఆర్థిక సహాయం
- అందించిన టీపీసీసీ కార్యదర్శి, ప్రచార కమిటీ కార్యనిర్వహక సభ్యులు దండెం రాంరెడ్డి
- పేదలకు ప్రజలకు ఎల్లపుడూ అండగా ఉంటాం



**శుభ తెలంగాణ :**నిరుపేద కుటుంబాలకు ఎల్లప్పుడూ ఆర్థికంగా సహాయం చేయడానికి తన ట్రస్టు ముందుంటుందని టీపీసీసీ కార్యదర్శి, ప్రచార కమిటీ కార్యనిర్వహక సభ్యులు దండెం రాంరెడ్డి అన్నారు. నియోజకవర్గంలోని అబ్దుల్లాపూర్ మేట్ మండలం, గౌరెల్లి గ్రామానికి చెందిన నీరుడి రాములు(60) గత పది రోజుల క్రితం గుండెపోటుతో మరణించడం జరిగింది.వారిది నీరుపెద కుటుంబం కావడంతో ఇంటికి పెద్ద దిక్కు అయన చనిపోవడంతో ఆ కుటుంబం స్థితిలో ఉండటంతో ఆ కుటుంబం పడుతున్న ఇబ్బందులు చూసి స్థానికులు ఇబ్రహీంపట్నం ముద్దుబిడ్డ టీపీసీసీ కార్యదర్శి, ప్రచార కమిటీ కార్యనిర్వహక సభ్యులు దండెం రాంరెడ్డికి తెలపగా వెంటనే ఆ కుటుంబ పరిస్థితిని తెలుసుకునీ మానవతా దృక్పథం తో దండెం రాంరెడ్డి వెంటనే స్పందించి వారి నివాసం వద్దకు వెళ్ళి తన ట్రస్టు ద్వారా కుటుంబ సభ్యులకు 10,000వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. అదేవిధంగా కుటుంబానికి ఎల్లం ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇవ్వడం జరిగింది. ఎటువంటి ఇబ్బందులు ఉన్న అండదండగా ఉంటానని వారికి ధైర్యం చెప్పి తనను సంప్రదించాలని తెలిపారు . ఆపదలో ఉన్న తమ కుటుంబానికి ఆర్థిక చేయూతనిచ్చిన దండం రామిరెడ్డికి రుణపడి ఉంటామని కుటుంబ సభ్యులు ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్యార బసవరాజ్, గ్యార రాజు,విఠల్ కుమార్, బాల్ రాజ్,కృష్ణా,జంగయ్య,గ్యార బాలరాజు, జీవన్,నీరుడి జంగయ్య,నీరుడి గణేష్, నీరుడి పరమేష్, నీరుడి రాజు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సౌండ్ శ్రీను, భువనగిరి పార్లమెంట్ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి నర్సింగ్, వెంకట్ రావు, మనీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సాధారణ వ్యక్తి అసాధారణంగా ఎదిగి చరిత్ర సృష్టించిన వ్యక్తి సర్వాయి పాపన్న గౌడ్

- వెన్ను చూపని వీరుడు సర్వాయి పాపన్న.. ● ఎస్సై గుండ్రాతి సతీష్



**శుభ తెలంగాణ :**ఈ యుద్ధాలు వద్దురా మనది గీత వృత్తి, అది చేసే బతకాలి అని తల్లి అన్నప్పుడు "తాడిచెట్టు ఎక్కితే ముంతకల్లు తప్ప, కొడితే గోల్కొండ కొట్టాలి. రాజై పాలించాలి"అని అన్నారు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్.రాజ్యాధికారం కోసం కృషి చేసిన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్న అని ఎస్సై గుండ్రాతి సతీష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పొట్టి శ్రీరాములు విగ్రహం సమీపంలో శ్రీ సర్వాయి పాపన్న గౌడ్ 373వ జయంతి సందర్భంగా కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు దేనికని రామన్న గౌడ్ ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నర్సింహులపేట ఎస్సై గుండ్రాతి సతీష్ హాజరై, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బహుజనుల సంక్షేమం కోసం తన ప్రాణాన్నే పణంగా పెట్టి పోరాడిన మహనీయుడు సర్వాయి పాపన్న అని, ఆయన సేవలను స్మరించుకున్నారు. అనంతరం కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు రామన్న గౌడ్, గునిగంటి మోహన్ లు మాట్లాడుతూ.. నిజాం నిరంకుశ పాలనను వ్యతిరేకించి దళిత బహుజనుల రాజ్యాధికారం కోసం పోరాడిన మహనీయుడు పాపన్నను స్మరించుకోవడం గర్వించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో కలిగిత కార్మిక సంఘం మండల నాయకులు గాడిపల్లి రవి, లింగయ్య, యాదగిరి, సతీష్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# భారత దేశ స్వాతంత్ర్యంకై ఆవిర్భవించిన సంఘం ఎఐఎస్ఎఫ్

**ఘనంగా ఎఐఎస్ఎఫ్ 88వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**

**విద్యార్థి సంఘాలను మరియు మీడియాను చూసి జంక్కుతున్న రాష్ట్ర ప్రభుత్వం**

**బందు మహేందర్**



**శుభ తెలంగాణ :** ప్రభుత్వ విద్య పరిరక్షణకై, నూతన జాతీయ విద్యా విధానానికి వ్యతిరేకంగా సమరశీల పోరాటాలు? భారత దేశ స్వాతంత్ర్యమే లక్ష్యంగా దేశ స్వాంత్ర్యం మా జన్మహక్కు అని 1936 ఆగస్టు 12న ఉత్తరప్రదేశ్ లోని లక్నలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఎఐఎస్ఎఫ్) ఆవిర్భావించి మా అంతం చూసిన స్వాతంత్రోద్యమ పంతం వీడం అంటూ దేశ స్వాతంత్ర్య రణరంగ సంగ్రామ పోరాటంలో ఎంతోమంది యువకిషోరాలను బలిదానం చేసిన ఏకైక విద్యార్థి సంఘమని, నాటి నుంచి నేటి వరకు 87 సంవత్సరాలుగా దేశ సమగ్రతపై విద్యారంగ సమస్యలపై సమరశీల ఉద్యమాలు నిర్వహిస్తున్న సంఘం ఎఐఎస్ఎఫ్ అని, రాష్ట్రంలో విద్యార్థి సంఘాలను మరియు మీడియాను చూసి రాష్ట్ర ప్రభుత్వం జంక్కుతుందని అందుకే ప్రభుత్వ పాఠశాలల్లోకి విద్యార్థి సంఘాలను, మీడియా అనుమతించవద్దని విద్యాశాఖ ద్వారా ప్రభుత్వం ఆదేశాలు ఇప్పించడం జరిగిందని, ప్రభుత్వ విద్య పరిరక్షణకై, నూతన జాతీయ విద్యా విధానానికి వ్యతిరేకంగా సమరశీల పోరాటాలు నిర్వహించాలని ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు బంధు మహేందర్ అన్నారు.

శుక్రవారం నాడు తోరూర్ మండల కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర ఒకేషనల్ కాలేజ్ లో ఎఐఎస్ఎఫ్ ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరిగాయి. ఎఐఎస్ఎఫ్ సంఘం ఆధ్వర్యంలో ఎఐఎస్ఎఫ్ 88వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా బందు మహేందర్ ఎఐఎస్ఎఫ్ శ్వేత అరుణపతాకాన్ని ఎగురవేసి అనంతరం ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని బ్రిటిష్ సామ్రాజ్యవాదుల చెర నుంచి మాతృభూమి విముక్తికై 1936 ఆగస్టు 12న ఎఐఎస్ఎఫ్ ఆవిర్భావించి దేశ స్వాతంత్రోద్యమంలో అసమాన పోరాటాలు నిర్వహించి, ఎంతో మంది విద్యార్థులను త్యాగం చేసిందని కొనియాడారు. పోరాటాలు, త్యాగాలే ధ్యేయంగా ఏర్పాటైన ఈ విద్యార్థి సంఘం స్వాతంత్ర్య అనంతరం ప్రభుత్వ విద్యా పరిరక్షణకై, శాస్త్రీయ విద్య, కామన్ విద్యావిధానం అమలుపై నిరంతరం పోరాటాలు సాగిస్తూ 87 సంవత్సరాలుగా విద్యార్థుల శ్రేయస్సు కోసం అశేష త్యాగాలు చేస్తూ ఆవిర్భావం నాటి నుంచి నేటివరకు గల్లి నుండి డిల్లీ వరకు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉద్యమాలే ఊపిరిగా - పోరాటాలే ప్రాణంగా విద్యారంగ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా విద్యారంగ సమస్యలపై చదువు-పోరాడు అంటూ దేశ వ్యాపితంగా ఉద్యమాలు నిర్వహిస్తున్న సంఘం ఎఐఎస్ఎఫ్ అని, దేశ స్వతంత్ర, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో, మలిదశ తెలంగాణ ఉద్యమంలో వీరోచిత పోరాటం చేసిన జాతీయ విద్యార్థి సంఘం ఎఐఎస్ఎఫ్ ఒక్కటేనని అన్నారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని వీరోచిత పోరాటం, 18 సంవత్సరములకు ఓటుహక్కు ఉద్యమం, 2000 సంవత్సరంలో బికాం విద్యార్థులకు బి.ఎడ్ లో అవకాశం ఇవ్వాలని వీరోచిత పోరాటం, హాస్టళ్ళ సమస్యలపై, కేసముద్రం మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పటుకై, విద్య వ్యతిరేక విధానాల అవలంబిస్తున్న పాలకులపై అలుపెరుగని సమరశీల పోరాటాలు చేసి దేశంలో ఎన్నో విజయాలు సాధించిందని అన్నారు. ఎంతోమంది రాజకీయవేత్తలను, మేధావులను అందించిన చరిత్ర ఎఐఎస్ఎఫ్ కు ఉన్నదని అన్నారు. 87 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన ఎఐఎస్ఎఫ్ ఉద్యమ స్ఫూర్తితో నేటి పాలకులు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై, ప్రభుత్వ విద్య పరిరక్షణకై, అసమానతలతో కూడిన నూతన జాతీయ విద్యావిధానంకు వ్యతిరేకంగా విద్యార్థులు పోరాటాలు గావించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థి సంఘాలను మరియు మీడియాను చూసి రాష్ట్ర ప్రభుత్వం జంక్కుతుందని అందుకే ప్రభుత్వ పాఠశాలల్లోకి విద్యార్థి సంఘాలను, మీడియా అనుమతించవద్దని విద్యాశాఖ ద్వారా ప్రభుత్వం ఆదేశాలు ఇప్పించడం జరిగిందని, మీరే గనక అభివృద్ధి చేసింటే ఈ అనుమతి వేటు ఎందుకని ప్రశ్నిచారు. విద్యార్థి సంఘాలతో సహా మీడియాను అనుమతించడం లేదంటే రాష్ట్ర ప్రభుత్వం ఎంత అభివృద్ధి చేసిందో కనబడుతుందని, రాష్ట్రంలో ఉండే ప్రభుత్వ పాఠశాలల్లో , కళాశాలల్లో, ప్రభుత్వ హాస్టల్లో కనీసం మౌలిక వసతులు లేవని విద్యార్థి సంఘాలు విద్యార్థులు పడే గోసను చూసి మీడియా సహాయంతో కవరేజ్ చేస్తుండడంతో ఎక్కడ ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని భయపడి విద్యార్థి సంఘాలను లోపలికి రానివ్వకపోవడం సిగ్గుచేటని అన్నారు. విద్యార్థి ఉద్యమాలను అణచి వెయ్యాలని చూస్తే అంతకు రెట్టింపు వేగంతో ఉద్యమిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ ఆవిర్భావ వేడుకలలో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు కిన్నారా సోయల్, పి సాయి కిరణ్, యశ్వంత్, సంపత్ కుమార్, రామ్ రాజ్, యాకన్న,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం మహిళలపై ఎందుకు ఇంత వివక్ష ?



- అభివృద్ధి చేయలేకనే అక్రమ అరెస్టులు
- కౌన్సిలర్ పైన కేసు పెట్టడం హేయనియమైన చర్య
- ప్రోటోకాల్ పై ప్రశ్నిస్తే అరెస్టు చేస్తారా
- టీపీసీసీ ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

**శుభ తెలంగాణ :**తుర్కయంజాల్ కూడలిలోని జెబీఆర్ కన్వెన్షన్ హాల్లో తుర్కయంజాల్ మున్సిపాలిటీ కౌన్సిలర్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్ అధ్యక్షతన పత్రిక విలేకరుల సమావేశ ఏర్పాటుకు టిపీసీసీ ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..తుర్కయంజల్ నుండి నాదర్ గుల్ వరకు రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన క్రమంలో స్థానిక మహిళా కౌన్సిలర్ అయినటువంటి కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్ గారు శిలాపలకాలపై తమ పేరు ఎందుకు వెయ్యలేదు అని అడిగినందుకు అధికార ఎమ్మెల్యే ఒక బీసీ మహిళా కౌన్సిలర్ పై నాన్ బైలాబుల్ కేసు పెట్టడం సమజసం కాదు అని అన్నారు.ప్రోటోకాల్ పై ప్రశ్నిస్తే కేసులు పెట్టి అరెస్టు చేస్తారా అని అధికార పార్టీపై విరుచుకు పడ్డారు. అధికార పార్టీ ప్రోటోకాల్ పాటించటం లేదని అన్నారు. మంత్రులకు, ఎమ్మెల్యే కి రాజ్యాంగంపై అవగాహన లేదని మండిపడ్డారు. నియోజకవర్గంలో పర్యటించిన మంత్రులకు చిత్తశుద్ధి లేదని, నియోజకవర్గంలో ఎం అభివృద్ధి చేశారని పర్యటించారని ప్రశ్నించారు. ప్రోటోకాల్ పై ప్రశ్నిస్తే నాన్ బెయలబుల్ కేసులుపెట్టడం సిగ్గుచేటని ఖండించారు. మున్సిపాలిటీ ల ద్వారా వచ్చిన ఆదాయం ఎటుపోతుందని, మున్సిపల్ ఆదాయాన్ని మున్సిపల్ కౌన్సిల్ కి ఇస్తే ఎప్పుడో అభివృద్ధి చేసేవాళ్ళమని అన్నారు. మున్సిపల్ ఆదాయం పై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అభివృద్ధి పై లెక్కలు చెప్పి అప్పుడు శిలాఫలకాలు వేసుకోవలని హితవు పలికారు. కమిషన్లు తీసుకుని దళిత బంధు ఇస్తున్నారని, అసలైన దళిత బిడ్డలకు దళిత బంధు ఇవ్వటం లేదని అన్నారు. పేద ప్రజలకు న్యాయం జరిగింది కాంగ్రెస్ హయాంలోనే అని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శిలు చిలుక మధుసూదన్ రెడ్డి, భూపతిగళ్ళ మహిపాల్,టిపిసిసి కార్యదర్శి కొత్తకుర్మ శివకుమార్,జెడ్పిటిసి బింగి దాసు గౌడ్,అధిబట్ల మున్సిపాలిటీ చైర్ పర్సన్ కొత్త ఆర్థిక ప్రవీణ్, తుర్కయంజాల్ మల్ రెడ్డి అనురాధ రాంరెడ్డి,వైస్ చైర్ పర్సన్ గుండ్లపల్లి హరిత ధనరాజ్ గౌడ్, పీసీసీ సభ్యులు కాకుమాను సునీల్,మాజీ ఎంపిపి లు రాచర్ల వెంకటేశ్వర్లు,జయమ్మ,ఫ్లోర్ లీడర్ కోశిక ఐలయ్య, కౌన్సిలర్స్ కుంట ఉదయ్ శ్రీ గోపాల్ రెడ్డి, రేవల్లి హరిత యాదగిరి, మేతరీ అనురాధ దర్శన్, మహిళా నాయకురాలు అమృత సాగర్, నాయకులు బాల్ రాజ్ గౌడ్,పంది పెంటయ్య, సుబ్బురు పాండు, సామ భీమ్ రెడ్డి,వెంకట్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ నాయకులు గుడ్ల అర్జున్, భరత్ రెడ్డి,గౌస్ పాషా,వాసు ప్రణీత్,నవనీత్ తదితరులు పాల్గొన్నారు.

# కూసంగీలో సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

**శుభ తెలంగాణ :**మెదక్ జిల్లా టేక్మాల్ మండల కేంద్రంలో గ్రామ గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373 వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ మహానీయుడి చిత్రపటానికి పూలమాలలు వేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సంగమేశ్వర్ గౌడ్ మాజీ ఉపసర్పంచ్ నారాయణ గౌడ్ సత్యనారాయణ గౌడ్ విరు మాట్లాడుతూ మూడు వందల ఏళ్ల క్రితమే మొఘల్ సామ్రాజ్యాన్ని భూస్థాపితం చేసి బహుజన వర్గాల అభ్యున్నతి కోసం వీరోచిత పోరాటం చేసిన గొప్ప ధీరుడు,బహుజన చక్రవర్తి శ్రీ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు. దోపిడిదారులను అంతమొందించి, దొరల,పెత్తందారుల ఆధిపత్యాలకు చరమగీతం పాడిన మహాత్ముడు సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు.కొన్ని వందల సంవత్సరాల క్రితమే గోల్కొండను ఏలిన బహుజన చక్రవర్తి శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని ఆయన ఉద్యమ జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు.ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషిచేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సయ్యద్ బేగం మాజీ సర్పంచ్ మొగల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామగల్ల అంజయ్య పత్తిగారి నారాయణ గౌడ్ కుంట నారాయణ అశోక్ గౌడ్ ప్రకాష్ గౌడ్ నరసింహ గౌడ్ గొల్ల బాలయ్య కొమ్మరి రాములు బాలు సాయిని పోశయ్య బిక్షపతి బేతయ్ భాను ప్రకాష్ గౌడ్ రమేష్ గౌడ్ ప్రసాద్ గౌడ్ మల్లేష్ గౌడ్ వెంకట్ గౌడ్ పాండు వినోద్ గౌడ్ గొల్ల శంకర్ మరియు తదితరులు పాల్గొన్నారు



# అనారోగ్యంతో మన తెలంగాణ రిపోర్టర్ మృతి...



**శుభ తెలంగాణ :** కామారెడ్డి జుక్కల్ నియోజకవర్గం లోని జిల్లా పిట్లం మండల కేంద్రానికి చెందిన ప్రముఖ సీనియర్ మన తెలంగాణ రిపోర్టర్ మండలి ప్రశాంత్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం ఉదయం మృతి చెందారు. ఆయన మృతి చెందాడు తెలియడంతో అంత్యక్రియలో జిల్లా రిపోర్టర్లు మరియు ప్రముఖ ప్రజా ప్రతినిధులు ప్రజలందరూ పాల్గొని ఆయన ఆత్మకుశాంతికి చేకూరాలని ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

# ధరణి సమస్యలు పరిష్కారం అవుతుంది



**శుభ తెలంగాణ :**ఆదర్శ గ్రామం గంగాదేవి పల్లి లో ధరణి పోర్టల్ లో ఉన్న సమస్యలపై అవగాహన కోసం నేతాజీ సర్వీస్ టీం ఆధ్వర్యంలో సర్పంచ్ గోనె మల్లారెడ్డి. అధ్యక్షతన శుక్రవారం ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ సివిల్ కోర్టు సీనియర్ జడ్జి %ఆ% ఉపేందర్ రావు హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ధరణి పోర్టల్ లో రైతులు ఇబ్బందులకు గురికాకుండా సంబంధిత అధికారులతో సమీక్షించి సమస్య పరిష్కరిస్తామని అన్నారు

# ఇంటర్ మొదటి ఏడాదికి ఈ నెల 21న స్పాట్ అడ్మిషన్లు

- ప్రిన్సిపల్ ఎ. సత్యనారాయణ

**శుభ తెలంగాణ :**ఇబ్రహీంపట్నం రంగారెడ్డి జిల్లా సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల బాలుర సిఓఈ నందు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరానికి గాను మిగిలిపోయిన అడ్మిషన్లకై స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని శుక్రవారం ప్రిన్సిపల్ ఎ. సత్యనారాయణ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. స్పాట్ అడ్మిషన్ల కోసమై ఆసక్తి కలిగిన విద్యార్థులు సంబంధిత ధ్రువపత్రాలతో ఈ నెల 21న ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు కళాశాలలో ప్రిన్సిపాల్ ను సంప్రదించాలన్నారు. స్పాట్ అడ్మిషన్ల కోసం పదవ తరగతిలో విద్యార్థులు రెగ్యులర్ గా ఉత్తీర్ణులైన వారు మాత్రమే అర్హులని కనీస ఉత్తీర్ణత 7.5 గ్రేడ్ ఉండాలన్నారు. వివరాలకు 9949356339 ఫోన్ నెంబర్ కు సంప్రదించాలన్నారు.

# బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న: ఎమ్మెల్యే పైళ్ల



**శుభ తెలంగాణ :** వలిగొండ మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో ఆఫీస్ కార్యాలయంలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా గోల్కొండ కోటపై జెండా ఎగరేసిన బహుజన వీరుడు, తెలంగాణ చత్రపతి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే పైల్ల శేఖర్ రెడ్డి అన్నారు
శుక్రవారం వలిగొండ మండల కేంద్రంలో సర్వాయి పాపన్న 373వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి మాట్లాడుతూ%ౌ
%తెలంగాణ రాక ముందు పోరాట యోధులను, మహనీయులను సమైక్య ప్రభుత్వం విస్మరించిందని, తెలంగాణ ప్రభుత్వం మహనీయుల ఆశయాలను కొనసాగిస్తుందన్నారు. బడుగు బలహీన వర్గాల ఆత్మగౌరవం కోసం పోరాడిన చరిత్ర సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ది అని, ఆయన పోరాట పటిమను పౌరుషాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని రాజ్యాధికారమే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు.. ఆయన చరిత్రను బాహ్య ప్రపంచానికి తెలిపే విధంగా కార్యక్రమాలు చేపడతామని పునరుద్ఘాటించారు.
300సంవత్సరాల కంటే ముందే బహుజన రాజ్యం కోసం గోల్కొండ కోటను అధిరోహించి గోల్కొండ సింహాసనాన్ని వశపరుచుకున్న బడుగు, బలహీన వర్గాల నాయకుడు సర్దార్ సర్వాయి పాపన్న అని గుర్తు చేశారు.
పాపన్న గౌడ్ ఒక గౌడకులానికే కాకుండా బీసీ సామాజిక వర్గానికి అన్ని కులాలకు సహకరించిన ధీరుడని, పెత్తందారులను ఎదురించి పేద ప్రజలకు అండగా నిలిచి ఆదుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్ రాజు, ఎంపీడీవో గీతారెడ్డి, జడ్పిటిసి వాకిటి పద్మా అనంత రెడ్డి, సర్పంచ్ బోల్ల లలిత శ్రీనివాస్, వైస్ ఎంపీపీ బాతరాజు ఉమా బాల నరసింహ,మార్కెట్ చైర్మన్ ఫైళ్ళ రాజ్య వర్ధన్ రెడ్డి, పడమటి మమతా ఎంపీటీసీ పల్సం రమేష్, చెరుకు శివయ్య, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు ఉచిత బస్ పాస్‌లు పంపిణీ...

- బస్ పాస్ లు అందజేసిన పిడిశెట్టి సతీష్...



**శుభ తెలంగాణ :**జనగామ నియోజకవర్గం బచ్చన్నపేట మండలంలోని ఇటికాలపల్లి గ్రామానికి చెందిన పిడిశెట్టి సతీష్ ఇటికాలపల్లి, రామచంద్రాపురం గ్రామాల నుంచి పాఠశాలకు, కళాశాలలకు వెళ్ళే విద్యార్థులకు 40 బస్ పాస్ లను ఉచితంగా అందజేశారు.ఈ సందర్భంగా పిడిశెట్టి సతీష్ మాట్లాడుతూ... విద్యార్థులు గ్రామానికి కుటుంబ సభ్యులకు మంచి పేరు తేవాలని, భవిష్యత్తులో వాళ్ళు ఎన్నో ఉన్నతమైన హోదాలు అధిరోగించాలని కోరుతూ, పిల్లలందరూ చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని చిన్ననాటి నుంచి విద్య అభ్యసించినట్టయితే మేధస్సు పెరుగుతుందన్నారు. ఉపాధ్యాయులు చెప్పిన ప్రతి విషయాన్ని సీరియస్ గా తీసుకొని చదివి ఉన్నత శిఖరాలకు చేరాలని చెప్పి కోరుకుంటూ భవిష్యత్తులో తమ వంతు సహకారంగా ఇలాంటి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.దీనిలో పాలుపంచుకున్న ఆర్టీసీ సిబ్బంది ఆడెపు కిషన్ బైరయ్య ధన్యవాదాలు తెలిపారు.విద్యార్థులకు ఉచిత బస్ పాస్ సౌకర్యాన్ని కల్పించినందుకు విద్యార్థులు, గ్రామస్తులు అభినందిస్తూ,శాలువతో సన్మానించి హార్షం వ్యక్తం చేశారు.

# 16 సి రూట్ బస్సు లు తాత్కాలికంగా దారి మళ్లింపు



**శుభ తెలంగాణ :**16 సి బస్సు దారి మళ్లిస్తున్నట్లు ఈసీఐఎల్ ఎక్స్ రోడ్ నుండి సికింద్రాబాద్ కు వెళ్లే బస్సులు దారి మళ్లిస్తున్నట్లు కుషాయిగూడ డిపో మేనేజర్ పి. చంద్రకాంత్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. 16 సి లో సంతోష్ మాత గుడి దగ్గర రోడ్డు పనులు జరుగుతున్నందువలన తాత్కాలికంగా రోడ్డును మూసి వేయడం జరిగింది. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బస్సులను ఓల్డ్ సఫిల్గుడా దర్గా నుండి హనుమాన్ నగర్ మౌలాలి ఆర్టీసీ కాలనీ, ఎన్ ఎం డి సి కాలనీ మీదుగా ఈస్ట్ ఆనంద్ బాగ్ సికింద్రాబాద్ వెళ్తుందని డిపో మేనేజర్ తెలిపారు.ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా 16 %జ/=% రూట్ లో బస్సులు కుషాయిగూడ డిపో కంటోన్మెంట్ డిపో రెండు డిపోల బస్సులు ప్రతి 20 నిమిషాలకు ఒక బస్సు అందుబాటులో ఉంటాయని కంటోన్మెంట్ డిపో మేనేజర్ రామ్మోహన్ తెలిపారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యం

- నందివనపర్తి గ్రామాన్ని పుణ్య క్షేత్రంగా తీర్చిదిద్దాలి
- విష వాయువులు వెదజల్లే ఫార్మా కంపెనీతో ప్రాంత ప్రజలను తీవ్రఇబ్బంది
- ఫార్మాసిటీ నీ రద్దుచేసి, దాని స్థానంలో ఐటీఐఆర్ సంస్థలు నెలకొల్పాలి
- మెట్రో రైలు సర్వీసులను ఇబ్రహీంపట్నం వరకు కొనసాగించాలి
- యాచారం ప్రభుత్వ ఆసుపత్రిని అప్గ్రేడ్ చేయాలి
- రాచకొండ చారిత్రక ప్రాంతాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలి
- మాజీ శాసనసభ్యులు కోదండ రెడ్డి,
- టీపీసీసీ కార్యదర్శి, ప్రచార కమిటీ కార్యనిర్వహక సభ్యులు దండెం రాంరెడ్డి,
- టిపిసిసి సభ్యులు మర్రి నిరంజన్ రెడ్డి



**శుభ తెలంగాణ :**కెసిఆర్ నిరంకుశ పాలన ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని మాజీ శాసనసభ్యులు కోదండ రెడ్డి,టీపీసీసీ కార్యదర్శి, ప్రచార కమిటీ కార్యనిర్వహక సభ్యులు దండెం రాంరెడ్డి, టిపిసిసి సభ్యులు మర్రి నిరంజన్ రెడ్డి,సీనియర్ నాయకులు లక్ష్మీపతి గౌడ్ అన్నారు.ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.... ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చలేదన్నారు, అభివృద్ధి శూన్యం అన్నారు.హైదరాబాద్ నగరానికి విశ్వనగరంగా తీర్చిదిద్దడంలో ఇబ్రహీంపట్నం అసెంబ్లీ నియోజకవర్గం కీలకపాత్ర పోషిస్తున్నది. ఔటర్ రింగ్ రోడ్డుకు చేరువగా వున్న ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అనేక ఇంజనీరింగ్ కళాశాలలు, ఇతర విద్యాసంస్థలు, అపారమైన నీటి వనరులు, విస్తారమైన ప్రభుత్వ భూములు కలిగి నగరాభివృద్ధిలో మరింత క్రియాశీల పాత్ర పోషించడానికి అపార అవకాశాలు కలిగి వున్నది. గ్రామీణ ప్రాంతాలు, వ్యవసాయ భూములు, కాలుష్య రహిత పట్టణ పరిస్థితులు కలగలిపిన ఈ నియోజకవర్గం నగరాభివృద్ధికి కావలసిన విద్యావంతులైన గ్రామీణ యువతను కలిగి వుండడం వల్ల మానవ వనరులకు ఎటువంటి కొరత లేకుండా వుంది.అయితే హైదరాబాద్ నగరానికి కూత వేటు పోషిస్తున్న ఇబ్రహీంపట్నం అసెంబ్లీ నియోజకవర్గం గత కొన్ని దశాబ్దాలుగా నిర్లక్ష్యానికి గురవుతూ, అభివృద్ధి కార్యక్రమాలకు ఆమడదూరంలో వుంటూ వస్తున్నది.

ఇకనైనా ప్రభుత్వం మేల్కొని నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టవలసిన అవసరం ఎంతో వుంది. ఎమ్మెల్యే నియోజకవర్గం అభివృద్ధిపై దృష్టి సారించాలని, ప్రజల చిరకాల వాంఛలను నెరవేర్చడానికి తక్షణం పూనుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇబ్రహీంపట్నం అసెంబ్లీ నియోజకవర్గంలో అభివృద్ధికి ప్రభుత్వం కొన్ని ప్రాధాన్యతా అంశాలపై దృష్టి కేంద్రీకరించాల్సిన అవసరం ఎంతో వుంది.వ్యవసాయ భూములను, వాతావరణాన్ని కలుషితం చేయగల ఫార్మాసిటీ ప్రాజెక్టు ప్రతిపాదనను రద్దుచేసి, దాని స్థానంలో ఐటీఐఆర్ సంస్థలు నెలకొల్పి, స్థానతికులకు ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలి.గ్రేటర్ హైదరాబాద్ నగరానికి కూతవేటు దూరంలో వున్నప్పటికీ రవాణా సౌకర్యాలు అంతంత మాత్రంగానే వున్నాయి. శరవేగంగా విస్తరిస్తున్న ఇబ్రహీంపట్నంలో జనసాంద్రత చాలా ఎక్కువ. ఇంజనీరింగ్, ఇతర విద్యాసంస్థలు నెలకొని వున్న ప్రాంతం కావడం వల్ల వేలమంది విద్యార్థులు అనేక ప్రాంతాల నుంచి ఇబ్రహీంపట్నం వచ్చి వెళుతుంటారు. ప్రజా రవాణాలో వారు ఎదుర్కొంటున్న అవస్థలు వర్ణనాతీతం. ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకొని, రానున్న రోజుల్లో పెరిగే జనసాంద్రత, చేపట్టబోయే ప్రాజెక్టుల నేపథ్యంలో మెట్రో రైలు సర్వీసులను ఇబ్రహీంపట్నం వరకు కొనసాగించవలసిన అవసరం వుంది.నాగార్జున సాగర్ నుంచి హైదరాబాద్ శివారు వరకు ఎటువంటి పెద్దాసుపత్రులు లేవు. ఈ రహదారిపై నిత్యం కొన్నివేల వాహనాలు, లక్షల్లో ప్రజలు ప్రయాణిస్తుటారు.యాచారం ప్రభుత్వ ఆసుపత్రిని అప్గ్రేడ్ చేయాలని, తగినన్ని వనరులను, వైద్యసిబ్బందిని సమకూర్చాలని, ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరారు.రాచకొండ చారిత్రక ప్రాంతాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలి అలాగే ఈ ప్రాంతానికి సినిమా రంగాన్ని మరియు పర్యాకులను ఆకర్షించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.యాచారం మండలంలో వున్న నంది వనపర్తి ప్రాంతాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దితే పర్యాటకులను విశేషంగా ఆకర్షించవచ్చు. నందివనపర్తి గ్రామాన్ని పుణ్య క్షేత్రంగా తీర్చిదిద్దాలి.రంగాపురం నక్షత్ర పరిశోధనా కేంద్రం పరిధిలో ఉస్మానియా విశ్వవిద్యాలయానికి చెందిన 200 ఎకరాల ప్రభుత్వ భూమి వుంది.నియోజకవర్గ రైతాంగానికి ఆధునిక సాగు విధానాలు అందుబాటులోకి వచ్చి దిగుబడులు పెరుగుతాయి.నియోజకవర్గంలోని అబ్దుల్లాపూర్ మెట్ మండలంలో ఒక డిగ్రీ కళాశాలను, ఒక ఇంటర్మీడియెట్, ఒక ఐటిఐ కళాశాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లో చాలా సమస్యలు ఉన్నాయని గ్రామ గ్రామాన ప్రజల దగ్గరికి వెళ్లి సమస్యలను వివరించి ప్రజలను చైతన్యపరిచి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం కష్టపడలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, రామిరెడ్డి, నాయకులు కమలాకర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పేదోళ్ల రాజు , వెలుగులోకి రాని యోధుడు సర్దార్



**శుభ తెలంగాణ :** చింతపల్లి మండల కేంద్రంలోని గౌడ సంఘం మిత్రులందరు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373 వ జయంతి వేడుకలు ఘనంగా చేశారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జై గౌడ్ జిల్లా అధ్యక్షులు పొలగోని వినోద్ గౌడ్ మాట్లాడారు తొలి మలిదశ విప్లవకారుడు ఔరంగజేబును తెలంగాణ దెబ్బ రుచి చూపించిన వీరుడు తెలంగాణ తొలి రాజు బహుజన రాజాధికార పోరాటయోధుడు గోల్కొండ భువనగిరి కోటల మహారాజు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు సర్వాయి పాపన్న గౌడ్ ఆశయల సాధనకు కృషి చేయాలిలిమండల కేంద్రంలో చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు కార్యక్రమంలో సాయి రెడ్డిగూడెం గ్రామ సర్పంచ్ కేశగొని రవీందర్ గౌడ్, చింతపల్లి గ్రామ గౌడ సంఘం నాయకులు కొప్పుల శ్రీనివాస్ గౌడ్ , బొడ్డు మహేష్ గౌడ్, కొప్పుల శంకర్ గౌడ్, గజ్జ అభినవ్, యాచారం ఆంజనేయులు, పాలకుర్ల రాజు, సిద్దగొని సత్యనారాయణ, కొప్పుల శ్రీనాథ్, కొప్పుల మహేష్, కొప్పుల రామకృష్ణ, పాలకుర్ల రాజు,, కొప్పుల వెంకటేష్,కొప్పుల రాకేష్, తదితర గౌడ నాయకులు పాల్గొన్నారు

# ఘనంగా ఝాన్సీ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

పెద్దవంగర మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో



**శుభ తెలంగాణ :**పాలకుర్తి నియోజకవర్గ శుక్రవారం రోజున పెద్దవంగర మండల కేంద్రంలో పాలకుర్తి నియోజకవర్గ నాయకురాలు శ్రీమతి హనుమాన్ల ఝాన్సీ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల సమక్షంలో కేక్ కట్ చేసి టపాసులు కాల్చి ఘనంగా వేడుకలు జరుపుకోవడం జరిగింది, పండ్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు రంగు మురళి గౌడ్ మండల ప్రధాన కార్యదర్శి పొడిశెట్టి సైదులు ఎస్టీ సెల్ అధ్యక్షులు సీతారాం నాయక్ , రెడ్డి కుంట తండా సర్పంచ్ జగ్గు నాయక్, పట్టణ యువత అధ్యక్షులు అన్నపురం వినోద్ గౌడ్, యూత్ ప్రధాన కార్యదర్శి ఆవుల మహేష్, మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎరుకల సమ్మయ్య గౌడ్, మండల సీనియర్ నాయకులు తోటకూరి శ్రీనివాస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు గద్దల స్వామి, గ్రామ ప్రధాన కార్యదర్శి కురుపల్లి గ్రామ ప్రధాన కార్యదర్శి కర్ణాకర్ రెడ్డి, జలాలుద్దీన్, జాటోత్ వెంకన్న, పన్నీర్ వేణు, యూత్ నాయకులు ఆవుల మహేష్, నిమ్మల స్వామి, శ్రీరామ్ సాంబి, రామ్ చరణ్, తదితర కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు

# మాజీ ప్రధాని పీవీ నరసింహారావు తనయుడు పీవీ ప్రభాకర్ రావు జన్మదిన సందర్భంగా పటాన్చెరువు గణేష్ గడ్డ దేవాలయంలో పండ్ల పంపిణీ కార్యక్రమం



**శుభ తెలంగాణ :**సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం రుద్రారం గ్రామం లో గణేష్ గడ్డ టెంపుల్ లో టి ఏ జె ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ తనుగుల జితేందర్ రావు ఆదేశాల మేరకు సంగారెడ్డి జిల్లా పటాన్ మండల రుద్రారం గ్రామంలో గణేష్ గడ్డ టెంపుల్లో మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు తనయుడ పి.వి జన్మదిన సందర్భంగా గణేష్ గడ్డలో
పీవీ నరసింహారావు వారి పేరు మీద అర్చన చేయడం జరిగింది సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ దేవుడిని కోరుకోవడం జరిగింది, అదేవిధంగా బస్టాండ్ లో మరియు టెంపుల్ వద్ద పండ్లు పంపిడి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీజేఎఫ్ అధ్యక్షులు సంగారెడ్డి టౌన్ ప్రెసిడెంట్ ఎండి జాకిర్ , పటాన్ చెరు వైస్ ప్రెసిడెంట్ హరీష్ రెడ్డి, స్వామి, శ్రీకాంత్ ముద్రాజ్, అనిల్ కుమార్, ఎర్ర శ్రీకాంత్, సత్యనారాయణ, మల్లికార్జున్ పంతులు తదితరులు పాల్గొన్నారు.

# బయ్యారంనూతన తహసిల్దార్ గా బి.భగవాన్ రెడ్డి

**శుభ తెలంగాణ** :మహబూబాబాద్ జిల్లా బయ్యారం:..బయ్యారం మండలం నూతన తహసిల్దారుగా బి భగవాన్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. గతంలో పనిచేసిన తహసిల్దార్ భద్రకాళిని మహబూబాబాద్ కలెక్టర్ ఆఫీస్ కు బదిలీ అయినట్టు తెలిసినది. నూతన తహసిల్దార్ బి భగవాన్ రెడ్డికి బయ్యారం మండల ప్రజలు, మరియు కార్యాలయ సిబ్బందిస్వాగతం పలకడం జరిగినది.

Edited, Printed, Published & Owned by Sri ChandraShekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :ChandraShekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com